# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 12 ఫిబ్రవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 126 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పలువురు సీనియర్ ఐఏఎస్‌ల బదిలీలు

### సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధప్రకాశ్ నియామకం




- **ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా కాత్యాయనీ దేవి నియామకం**
- **దివ్య దేవరాజన్‌కు పంచాయతీరాజ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు**

తెలంగాణ ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. తాజాగా విడుదలైన అధికారిక ఉత్తర్వుల ప్రకారం పలు ప్రధాన శాఖల్లో ఉన్నతాధికారుల మార్పులు చేపట్టింది. ఈ బదిలీలు రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**- హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం):**

## ముగిసిన మున్సిపల్ పోలింగ్

### చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం



***చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు.***

***- హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం):***

### ఎన్నికల్లో స్వల్ప ఉద్రిక్తతలు

- పలుచోట్ల పరస్పర ఘర్షణలు
- దొంగ ఓట్ల ఆరోపణలతో పోలీసుల జోక్యం

2



## ఓటేసిన పలువురు ప్రముఖులు

### కొడంగల్‌లో ఓటేసిన సీఎం రేవంత్


### మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం):**
మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ...మిగతా 2లో

## మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్

### కొత్తగా సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లు ఏర్పాటు

- నేటి నుంచి అమల్లోకి జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ
- జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్




జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినరు కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

***- హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం)***

## 73.03 శాతం పోలింగ్ నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం)**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్ర ఐదు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియగా.. క్యూలో నిల్చున్న వారికి 7 గంటల వరకూ అవకాశం ఇచ్చారు. మొత్తం మున్సిపల్ ఎన్నికల్లో 73.01 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఏడు కార్పొరేషన్లలో 66.05 శాతం పోలింగ్ నమోదవగా.. 116 మున్సిపాలిటీల్లో 75.88 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం నమోదవగా.. అత్యల్పంగా 59.68 శాతం నందికొండ మున్సిపాలిటీలో నమోదైంది. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడంలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పాటు ఈ ఆధునిక వెబ్‌కాస్టింగ్ సాంకేతికత ఎంతగానో తోడ్పడిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఎన్నికల కోసం తెలంగాణ పోలీసులు అత్యంత పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారని డీజీపీ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,203 పోలింగ్ స్టేషన్లను కవర్ చేస్తూ భారీ ఎత్తున భద్రతను కల్పించామన్నారు.

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

### జనగణమన కంటే ముందే వందేమాతరం

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది.

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (నినాదం)**

6

## కాంగ్రెస్‌దే హవా!

### దాదాపు 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ



తెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి.

**- హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం)**

- బీఆర్ఎస్, బీజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలు
- నిజామాబాద్, కరీంనగర్‌లలో బీజేపీకి.. మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యం
- ఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ




## మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు

### శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయల తదితర క్షేత్రాలకు..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది.

**- హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నినాదం)**

2

## ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

### 500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు

- ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు
- ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

6

## టాయిలెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

- అనవసర యుద్ధాల్లోకి మమ్ములను లాగారు
- ఆఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం
- అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన పాక్ రక్షణ మంత్రి

6



### 24 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం

- నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి
- గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ

**అమరావతి, ఫిబ్రవరి 11 (నినాదం):**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది.

2

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు



### 14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్

- 15, 16 సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్ పై చర్చ
- 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు
- బిఏసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం

2

### స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

#### అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రగతి పయనం

- 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం
- 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు
- విద్యుత్, సాగునీటి పారుదల రంగాల్లో తిరోగమనం
- వ్యవస్థల నిర్వీర్యంతో కుంటుపడిన అభివృద్ధి రంగం
- ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

2





### 11 వ తేదీ.. 11 మంది.. 11 నిమిషాలు

#### వైసీపీ హాజరుపై స్పీకర్ ఛలోక్తులు

**అమరావతి, ఫిబ్రవరి 11 (నినాదం):**
ఏపీ అసెంబ్లీ లాబీలో మీడియాతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరై కాసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ..మిగతా 2లో

# ప్రమాదవశాత్తు చెరువులో పడి కూలి మృతి



**ఆర్మూర్, ఫిబ్రవరి 11-( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని ఆకులూర్ అంబర కుంట చెరువులో నారాయణ అనే కూలి ( మేస్త్రి ) పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి దొడ్డికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు వేల్పూర్ మండలం పోలీసులు తెలిపారు. మృతి చెందిన కూలీ గిద్ద గ్రామం నుండి చంగల్ గ్రామానికి విచ్చేసి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అటువైపు మేకలు కాస్తున్న కాపరి ఈ సంఘటన గ్రామ సర్పంచ్ జిన్నా జనార్ధన్, ఉప సర్పంచ్ సురేందర్ కు తెలియజేయడంతో, స్థానిక అక్కులూరు గ్రామ ప్రజాప్రతినిధులు వేల్పూర్ మండలం పోలీసులకు సమాచారం అందించడంతో, పోలీసులు విచ్చేసి సంఘటనకు చేరుకుని స్థానిక గ్రామస్తుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో శవాన్ని చెరువులో నుండి బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు వేల్పూర్ మండలం పోలీసులు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌పై భాజపా జెండా ఎగరబోతుంది

**-ఓటు హక్కు వినియోగించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం) :** ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుందని అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్యే దంపతులు నగరంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇందూరు-మన మేయర్ నినాదంతో ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముందుకెళ్లిన భారతీయ జనతా పార్టీ కి నగరంలోని అన్ని డివిజన్ లోని ప్రజలు భాజపాకు మద్దతు తెలిపారని ఆయన అన్నారు. మెజారిటీ స్థాయిలో అన్ని డివిజన్ లలో ప్రజలు కమలం పువ్వు కు ఓటు వేసి పార్టీ తరఫున నిలిచారని ఆయన అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

**-జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**





**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 11 ( నినాదం):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల పురపాలిక పరిధి లోని దౌదర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఐజ జెడ్పిహెచ్ఎస్ లో, పరిపురం అంగన్వాడి భవనంలో, శాంతి నగర్ జెడ్పిహెచ్ఎస్ లో, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకు రాకూడదని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్ లు ఇచ్చిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఆయా వార్డుల పరిధి లోని మొత్తం ఓటర్ల సంఖ్య తెలుసుకుని పలువురు ఓటర్లతో మాట్లాడారు. ఆయా పోలింగ్ కేంద్రాల వెలుపల అతికించిన పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి గుర్తుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయం ప్రకారం జరిగిన ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రం ఐదు గంటల లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఐజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వడ్డేపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్స్ ను ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములలో వార్డులు, పోలింగ్ బూతుల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్ లను అమర్చాలని అక్కడి అధికారులకు సూచించారు. కౌంటింగ్ హాల్స్ లో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయడమే కాక ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ అదనపు పోలీస్ బలగాలను నియమించామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు ఎస్పీ శంకర్, డిఎస్పి మొగిలయ్య, ఆయా మున్సిపాలిటీల ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతా నిర్వహణకు కేవైసీ తప్పనిసరి

**-ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కే సుధాకర్**



**దమ్మపేట, ఫిబ్రవరి 11(నినాదం):** ప్రతి వినియోగదారుడు బ్యాంక్ ఖాతా యొక్క కేవైసీ, సికేవై, రీకేవైసీ ని తప్పనిసరిగా చేయించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దమ్మపేట బ్రాంచ్ మేనేజర్ కే సుధాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం, మందలపల్లి పంచాయతీ కార్యాలయాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఆర్థిక అక్షరాస్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ వీక్ కేవైసీ అప్డేట్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ దమ్మపేట బ్యాంక్ మేనేజర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి అవగాహన కల్పించడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కేవైసీ అప్డేట్ చేయడం వలన ఖాతాదారుడు యొక్క వివరాల నవీకరణ జరుగుతుందన్నారు. 60 సంవత్సరాల లోపు ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేయించుకోవాలన్నారు. ఈ బీమా చేయించుకోవడం వలన మీ కుటుంబానికి ఆర్థిక రక్షణగా ఉంటుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్సి కౌన్సిలర్ వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు

## తుర్రవారిగూడెంలో సర్పంచ్ కుంజజాన్ అధ్యక్షతన గ్రామసభ



**అశ్వాపురం,ఫిబ్రవరి11(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుర్రవారిగూడెం గ్రామంలో సర్పంచ్ కుంజ జాన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.సర్పంచ్ కుంజ జాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పూర్తికాని అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వేగంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు తదితర సమస్యలను ఐదేళ్ల పరిపాలనలో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్





## ఓటింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం) :** నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో అన్ని చోట్ల పోలింగ్ మంగళవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమ య్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 8.25 శాతం పోలింగ్ నమోదయ్యింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6.49 శాతం, ఆర్మూర్ లో 11.05 శాతం, బోధన్ లో 14.24 శాతం, భీంగల్ లో 9.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 11 గంటల సమయానికి సగటు పోలింగ్ 22.54 శాతం జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.94 శాతం, ఆర్మూర్ లో 29.60 శాతం, బోధన్ లో 32.35 శాతం, భీంగల్ లో 31.09 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఓటింగ్ అనూహ్యంగా పుంజుకుంది. సగటున 39.68 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35.49 శాతం, ఆర్మూర్ లో 47.93 శాతం, బోధన్ లో 50.69 శాతం, భీంగల్ లో 51.53 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి సగటున 48.55 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43.18 శాతం, ఆర్మూర్ లో 60.07 శాతం, బోధన్ లో 61.77 శాతం, భీంగల్ లో 63.65 శాతం పోలింగ్ నమోదయ్యింది. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, ఇలా త్రిపాఠి నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్, అర్సపల్లి పాఠశాల, మాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని రాం మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పెర్కిట్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కలెక్టర్ నేతృత్వంలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు.

నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి సైతం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలి

**-వెబ్ కెమెరాల ద్వారా వీక్షించిన సీపీ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, భీంగల్ పట్టణాల్లో జరుగుతున్నటువంటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఉదయం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. పోలింగ్ బూతులలో పోలింగ్ సరళిని వెబ్ ఐ.పి కెమెరాల ద్వారా క్షుణ్ణంగా వీక్షించారు. ఈ ఎన్నికల సరళని వెబ్ ఐపి కెమెరాల ద్వారా వీక్షించడానికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో 1203 వె.బ్ ఐపి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తూ.చా తప్పకుండా పాటించాలని, ప్రజలు ఎక్కడ కూడా గుమిగూడకుండా తగు చర్యలు, భద్రత ఏర్పాట్లను పట్టిష్టపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఖిల్లా చౌరస్తా లో గల పోలింగ్ కేంద్రం వద్ద నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుడిని చూసిన ఆయన వెంటనే స్పందించి స్వయంగా వీల్ చైర్ను నెట్టుకుంటూ వెళ్లి సదరు వృద్ధుడు ఓటు వేయడానికి సహకరించారు. నిజామాబాదు పోలింగ్ కేంద్రం వద్ద ఒక వృద్ధుడు అనారోగ్యంతో ఒక్కసారిగా కింద పడిపోగా, అక్కడే విధుల్లో ఉన్న జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది తక్షణమే స్పందించారు. పరిస్థితిని గమనించిన పోలీసులు ఆయనను వెంటనే స్ట్రెచర్‌పై పడుకోబెట్టి , అక్కడికి చేరుకున్నఅంబులెన్స్ వరకు జాగ్రత్తగా మోసుకెళ్లారు. అనంతరం ఆయనను మెరుగైన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



## దేశం కోసం ధర్మం కోసం ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-ఓటు వినియోగించుకున్న ఎంపీ అరవింద్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం) :** పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి వినాయక్ నగర్ లోని డివిజన్ నెంబర్ 45 లో గల గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో బుధవారం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం అయన విలేకరులతో మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఓటు హక్కు వినియోగించుకో వాల న్నారు. ఇందూర్ లో అత్యధిక శాతం రికార్డు నమోదయ్యేలా ఓటు హక్కు వినియోగించుకో వాలన్నారు.

## తుర్రవారిగూడెంలో సర్పంచ్ కుంజ జాన్ అధ్యక్షతన గ్రామసభ



**అశ్వాపురం,ఫిబ్రవరి11(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుర్రవారిగూడెం గ్రామంలో సర్పంచ్ కుంజ జాన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.సర్పంచ్ కుంజ జాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పూర్తికాని అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వేగంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు తదితర సమస్యలను ఐదేళ్ల పరిపాలనలో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ హర్ష, పంచాయతీ కార్యదర్శి భానోత్ ప్రతాప్, గ్రామంలోని ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


**సింగరేణి కాలరీస్ కార్మిక సంఘాలు పిలుపు**



**మణుగూరు ఫిబ్రవరి 11 (నినాదం):** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులంతా ఐక్యంగా ఉండి సమ్మెలో పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం మణుగూరు సింగరేణి కాలరీస్ సంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా నేడు జరగనున్న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులంతా సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ రద్దుచేసి కొత్త చట్టాలైన 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులు లాంటి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కఠినమైన కార్మిక చట్టాలు కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తూ అనేక రకాలైనటువంటి కొత్త చట్టాలను తేవడం వ్యతిరేకిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి కాలరీస్ లో కొత్త చట్టాలు మూలంగా సింగరేణి గనులన్నీ ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదకరమైనటువంటి చట్టాలను బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని పాత చట్టాలను అమలులోకి తేవాలని వారు పిలుపునిచ్చారు. గతంలో ప్రాణ త్యాగాలు అర్పించి ఎందరో కార్మికులు, కార్మిక నాయకులు ప్రాణాలు అర్పించి తెచ్చుకున్న 29 చట్టాలను రద్దు చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వము వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడి విధానాలను తీసుకువచ్చి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ విధానాలను తీసుకు వచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా లో ముఖ్యపాత్ర పోషించే సింగరేణి కాలరీస్ పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల నాటికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరిక జారీ చేశారు. ఈ సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉదయం నుంచే కార్మికులు సంపూర్ణంగా సమ్మెలో పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మణుగూరు సింగరేణి కాలరీస్ ఐ ఎన్ టి సి కార్మిక నాయకులు కృష్ణంరాజు, టీబీజీకేఎస్ సంఘం నుంచి నాగవెల్లి వెంకట్, సిఐటియు కార్మిక నాయకులు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ దే





**ఆర్మూర్, ఫిబ్రవరి 11-( నినాదం):** మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇళ్లకు మోక్షం లభించిందని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం లోని సుంకెట్ గ్రామంలో బుధవారం రోజున స్థానిక సర్పంచ్ మాక్లూర్ వనజ నర్సాగౌడ్ అధ్యక్షతన, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సి. గంగాధర్ ఆధ్వర్యంలో యమ రాధిక గంగా మోహన్ నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడంతో, గ్రామ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల, గ్రామ ప్రజల కోరిక మేరకు సుంకెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయనచేతుల మీదుగా పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం మూడు లక్షల తప్పుడు దృవపత్రాలను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తప్పుడు ధ్రువపత్రాలను అందించడం వల్ల, మూడు లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్లు కూలగొట్టుకున్నారని, ఈ విషయమై అధికార ప్రభుత్వానికి విన్నవించడంతో, మోసపోయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు, తిరిగి అట్టి లబ్ధిదారులను గుర్తించి ఐదు లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించి ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లేదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో మూడు లక్షల మంది లబ్ధిదారులకు డూప్లికేట్ ప్రొసిడింగ్ అందించి మోసం చేసిందని, అట్టి మోసాన్ని నమ్మి లబ్ధిదారులు తమ ఉంటున్న గూడును కూలగొట్టుకొని రోడ్డు పాలయ్యారని, కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయిన వారిని గుర్తించి మళ్లీ ఇండ్ల నిర్మాణాలకు అనుమతి నివ్వడమే కాకుండా, అలాంటి మోసపోయిన లబ్ధిదారులకు తిరిగి ఇండ్లు నిర్మించుకునేందుకు నిధులు అందించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించిందని ఆయన అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుని ఆదుకుందని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సునీల్ కుమార్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 24 అజెండా అంశాలకు కేబినేట్ ఆమోదం

**నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి**

**గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ**


**అమరావతి,ఫిబ్రవరి11(నినాదం) :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెం టివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం' కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతం లో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీకి సంబంధించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మె ల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అసెంబ్లీలో 'ఆవు కథలు' చెప్పవద్దని, సమాధానాలు క్లుప్తం గా, అర్థమయ్యేలా ఉండాలని మంత్రులకు చెప్పారు. మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు.

# అసెంబ్లీలో సబ్జక్టుపై అవగాహనతో రావాలి

**ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు**

**ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే**

**ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన**



**అమరావతి, ఫిబ్రవరి11(నినాదం):** వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్జెక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలనీ సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్ధిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం. కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు' అని చంద్రబాబు అన్నారు.

# అంబటి రాంబాబును వెన్నాడుతున్న కేసులు

**బెయిల్ దక్కినా విడుదలలో మరింత ఆలస్యం**

**గుంటూరు, ఫిబ్రవరి11(నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసుల పరంపర కొనసాగుతోంది.. అంబటిపై మరో పీటీ వారెంట్ జారీ చేయబడింది. సత్తెనపల్లి పోలీసులు నేడు ఆయనను కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ పీటీ వారెంట్ 2023లో సత్తెనపల్లిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల లక్కీ డ్రా లాటరీకి సంబంధించి జారీ చేశారు. పింఛన్ లబ్ధిదారులలో 200 మందిని మినహాయించి, ఇతరులకు లక్కీ డ్రా టిక్కెట్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని గాదె వెంకటేశ్వర రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. గతంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణ విధానంపై ఆందోళన కేసులో అంబటికి బెయిల్ మంజూరు అయినప్పటికీ, ఈ కొత్త పీటీ వారెంట్ ద్వారా ఆయనపై మరింత విచారణ కొనసాగుతుంది. మున్సిపల్ సివిల్ కోర్టు ఈ వారెంట్ జారీ చేసింది. సత్తెనపల్లి పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు అంబటిని హాజరుపరచనున్నారు, తద్వారా ఆయన విడుదల మరింత జాప్యం అయ్యే అవకాశం ఉంది. గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో సత్తెనపల్లి పోలీసులు పీటీ వారెంట్ వేశారు. సత్తెనపల్లిలో సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో అంబటి వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అంబటి నేతృత్వంలో లక్కీ డ్రా పేరుతో లాటరీ టికెట్ల విక్రయాలు జరిగాయి. సచివాలయ వలంటీర్స్ ద్వారా ఈ టికెట్ల అమ్మకాలు జరిగాయి. 2023లో సంక్రాంతి లక్కీ డ్రా లాటరీ టికెట్లు అమ్మకాలపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు సబ్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో అంబటి రాంబాబుపై 2023 జనవరి 16న సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ లక్కీ డ్రా కేసులో తాజాగా పీటీ వారెంట్ జారీ అయింది. మూడు రోజుల క్రితం కూడా అంబటి రాంబాబుకు సంబంధించిన కేసులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గతేడాది నవంబర్ 12న మెడికల్ కాలేజీల పీపీపీ మోడల్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని వెళ్లారు. ఈ ఘటనపై అప్పట్లోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంపై కేసు దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పీటీ వారెంట్లో ప్రస్తావించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి11 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీలో ఉన్న చుక్కరాజు తండ్రి చుక్క సత్యం బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెంటనే ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చుక్క సత్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉదయం వరకు బాగానే ఉన్నారని, ఎన్నికల్లో నిలబడ్డ తన కొడుకును రాజును పోలింగ్ ఉండడంతో ఆశీర్వదించి పంపారని, అనంతరం గుండెల్లో ఏదో దడగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించిన ఫలితం దక్కలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుక్క సత్యం మృతి అందరికీ ఆవేదన కలిగించే విషయమని, అయినా విధిరాతను ఎవరు తప్పించుకోలేరని, రాజు కుటుంబానికి తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మైనార్టీ నాయకులు రహీం, రఫీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో ఘనంగా సాగుతున్న నంది మేడారం జాతర



**నర్సంపేట ఫిబ్రవరి11 (నినాదం) :** నర్సంపేట మండలం రాజుపేట గ్రామం లో గల నంది మేడారం శ్రీ సమ్మక్క - సార లమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో బాగంగా బుధవారం మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా నుంచి పూజరాలు పగిడిద్దరాజు వేల్పులు , జంపన్న వేల్పులు ,వన దేవత శ్రీ సారలమ్మ తల్లిని గద్దెలకు తీసుకువచ్చారు. డప్పుచప్పుళ్ళు ,వాయిద్యాల నడుమ నృత్యాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. రాత్రి సమయంలో గిరిజనుల ఆటపాట ఉత్సహా భరితంగా సాగింది. గురువారం వన దేవత శ్రీ సమ్మక్క తల్లిని గట్టు నుండి గద్దెలకు తీసుకురావడం జరుగుతుందని ఆలయ పూజారి మోతే సంజీవ్ కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకుపాత్రులు కాగలరని కోరారు. రాజుపేట వద్ద ఆలయ పూజారి మోతే సంజీవ్ కుమార్ తన స్వంత ఖర్చులతో నిర్మించిన శ్రీ సమ్మక్క- సారలమ్మ,కాళీమాత ఆలయం నిర్మించి ఏడాది పూరైన సందర్భంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం భక్తుల మొక్కులు, చెల్లించుకొనుట, అమ్మవార్లులకు బోనాలు, ఒడిబియ్యం, చీర జాకెట్, యాటపోతులు,కోడిపుంజులు చెల్లించబడుతుందన్నారు. నంది మేడారం జాతర తలపతి (సమ్మక్క వంశస్తులు) చంద వీరయ్య సమక్షంలో ,జాతర దేవర బాల మోతే సిద్ధు పలువురు పూజారులతో జాతర వైభవంగా కొనసాగుతున్నది.


anjani foods

**అంజనీ ఫుడ్స్ లిమిటెడ్**

CIN: L65910AP1983PLC004005
రిజిస్టర్డ్ ఆఫీస్: డా॥ బి.వి. రాజు మార్గ్, విష్ణుపూర్, దుర్గాపూర్, గరగపర్రు రోడ్, భీమవరం-534202. ప.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.
వెబ్‌సైట్: www.anjanifoods.in, ఫోన్ నెం. 040-40334848, ఇ-మెయిల్ ఐడి: cs@freshchoice.in

**31 డిసెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికపు & తొమ్మిది నెలల స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం**
(ఐసిఎఐ ద్వారా జారీచేయబడిన అకౌంటింగ్ స్టాండర్డ్ 21ను అనుసరించి)
(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | ఏకీకృత | | | | | | స్వతంత్ర | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | తొమ్మిది నెలల ముగింపు | తొమ్మిది నెలల ముగింపు | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | తొమ్మిది నెలల ముగింపు | తొమ్మిది నెలల ముగింపు | సంవత్సరపు ముగింపు |
| | | 31.12.2025 | 30.09.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 | 31.12.2025 | 30.09.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 1,692.88 | 1,541.05 | 1,653.64 | 4774.71 | 4555.15 | 5,982.69 | 1,493.59 | 1,363.97 | 1,481.78 | 4,234.42 | 4,080.53 | 5,353.61 |
| 2. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 64.21 | 41.85 | 64.57 | 143.06 | 154.07 | 176.07 | 56.68 | 47.16 | 58.71 | 150.58 | 153.91 | 192.77 |
| 3. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 35.29 | 12.92 | 64.57 | 56.29 | 154.07 | 176.07 | 27.76 | 18.24 | 58.71 | 63.81 | 153.91 | 192.77 |
| 4. | నికర ఆదాయం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 19.31 | (0.33) | 48.73 | 16.04 | 121.58 | 133.70 | 9.94 | 4.47 | 43.29 | 22.21 | 121.65 | 149.74 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత) | (0.59) | | | (0.59) | | 0.95 | - | - | - | | | (0.89) |
| 6. | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 |
| 7. | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఇపిఎస్) అసాధారణ ఐటంల పూర్వము | | | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.05 | 0.00 | 0.16 | 0.07 | 0.43 | 0.51 | 0.04 | 0.01 | 0.15 | 0.08 | 0.44 | 0.54 |
| | (బి) డైల్యూటెడ్ | 0.05 | 0.00 | 0.16 | 0.07 | 0.43 | 0.51 | 0.04 | 0.01 | 0.15 | 0.08 | 0.44 | 0.54 |
| 8. | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఇపిఎస్) అసాధారణ ఐటంల తరువాత | | | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.05 | 0.00 | 0.16 | 0.07 | 0.43 | 0.51 | 0.04 | 0.01 | 0.15 | 0.08 | 0.44 | 0.54 |
| | (బి) డైల్యూటెడ్ | 0.05 | 0.00 | 0.16 | 0.07 | 0.43 | 0.51 | 0.04 | 0.01 | 0.15 | 0.08 | 0.44 | 0.54 |

**గమనిక:**
సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనా యొక్క సారాంశమును స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలు పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) పై లభ్యమగును.

ఫలితాలను వీక్షించడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

తేది: 11.02.2026
ప్రదేశం: హైదరాబాద్

అంజనీ ఫుడ్స్ లిమిటెడ్ కొరకు
సం/-
కలిదిండి ఆదిత్య విస్సం
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 06791393




ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్



ఓటు హక్కు వినియోగించుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

# రామగుండం కార్పొరేషన్‌లో 69.32శాతం పోలింగ్

**ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్ ప్రక్రియ**

**మహిళల ఉత్సాహం.. స్పష్టంగా కనిపించిన తీరు**




**రామగుండం ఫిబ్రవరి 11 (నినాదం) :** రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. నగరపాలక పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం 272 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 59 డివిజన్లలో 1,79,624 మంది ఓటర్లు నమోదు కాగా, వారిలో 1,24,520 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం పోలింగ్ శాతం 69.32గా నమోదైంది. ఓటింగ్‌లో మహిళలు స్వల్పంగా పురుషుల కంటే అధికంగా పాల్గొనడం గమనార్హం. 62,868 మంది మహిళా ఓటర్లు, 61,640 మంది పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకోగా, 12 మంది ఇతర వర్గాలకు చెందిన ఓటర్లు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం కొంత మందగమనంగా సాగిన పోలింగ్, మధ్యాహ్నం తర్వాత వేగం పుంజుకుంది. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించగా, అధికారులు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు నమోదు కాలేదు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఓట్ల లెక్కింపు నిర్ణీత తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తంగా రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం రాజకీయ పార్టీలకు ఉపశమనం కలిగించింది.

## మల్లికార్జున స్వామి కరుణ, కటాక్షాలు

# భక్తులందరిపై ఉండాలి





**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ నల్లగుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) దేవాలయంలో శివ గురుస్వామి, ఆలయ ధర్మకర్త దూది మెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలధారణ అంటేనే అత్యంత కఠినమని, ఈ దీక్షతో స్వామివారిని 41 రోజుల పాటు నియమ నిబంధనలతో కటోర దీక్ష పాటించడం వారి భక్తికి నిదర్శనం అన్నారు. శివ స్వాములతో పాటు భక్తులందరిపై ఆ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కరుణా కటాక్షాలు సంపూర్ణంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, క్రిష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, నాయకులు ఫిరోజ్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు మన బాధ్యత

**జిల్లా బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు మన బాధ్యత అని, ప్రజా సేవకులకు పట్టం కట్టాలని బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. బుధవారం జరిగిన వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో నందిమల్ల అశోక్, శారద దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగ కుండా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు సేవలు అందించే వారిని మాత్రమే ఎన్నుకోవాలని ఆయన సూచించారు

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 11 (నినాదం) :** మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండి లోని కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 5,88,058( ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) 49 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్, హేమంత్ కుమార్, రత్నాకర్ రావ్, అనిత, రవీందర్ రెడ్డి, గణేష్ , మాజీ చైర్మన్ రాందాస్ సంతోష్, భక్తులు రత్నమాల, రత్న కుమారి, ప్రసన్న, లక్ష్మణ్, సుబ్బారావు, టి మధుసూదన్ రావు, ఫణికుమారి, కె వి ఎస్ ప్రసాద్, లక్ష్మి, రవి కుమార్, నాగరాజ్, పద్మజ, వెంకటేశ్వర్లు, అశోక్, సందీప్ గౌడ్ , సంజయ్ కుమార్, నిర్మల, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 90 శాతం మున్సిపల్ స్థానాలు కైవసం

**కాంగ్రెస్ పరిపాలననే ప్రజలు కోరుకుంటున్నారు**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. కోదాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మొత్తం 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పరిపాలననే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. మరోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పట్టణ నాయకులు ఉన్నారు.

ఎడిటోరియల్

## స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷– జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ధోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపిలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మందిఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ ప్రక్రియను సమీక్షించనున్నట్లు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ అముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు.

# టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

అనవసర యుద్ధాల్లోకి
**మమ్మలను లాగారు**
అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం
అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు
గుప్పించి పాక్ రక్షణ మంత్రి



**ఇస్లామాబాద్, (నినాదం):** ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బులు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యం హింసతో బతికే దేశానికి ఇంత కంటే గౌరవం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూస్తున్నారని స్వయానా రక్షణమంత్రి వాపోయారు. స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలా ఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగా ఉందంటూ ఆయన మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అయ్యాయి.

పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా ఆ దేశ పార్లమెంట్ సాక్షిగా షాకింగ్ కామెంట్స్ చేశారు. అమెరికా తన సొంత ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను టాయిలెట్ పేపర్ కంటే దారుణంగా వాడుకుని వదిలేసిందని వాపోయారు. అమెరికాతో సంబంధాలు పాకిస్తాన్‌ను బలహీనపరిచి అస్థిరంగా మార్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1999 తర్వాత అమెరికాతో కలిసి పనిచేయాలని పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. పాకిస్తాన్ ఎప్పుడూ తమకు సంబంధం లేని యుద్ధాల్లోకి లాగబడిం దని ఆయన బహిరంగంగా అంగీకరించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు. 1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించు కుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆరోపించారు .ఆఫ్ఘాన్‌పై అమెరికా చేసిన యుద్ధానికి పాక్ మద్దతు ఇవ్వడం ద్వారా తాలిబన్లకు పాకిస్తాన్ వ్యతిరేకంగా మారిందని ఒప్పుకున్నారు. అమెరికా చివరికి ఈ ప్రాంతం నుండి వైదొలగడంతో పాకిస్తాన్ దీర్ఘకాలిక హింస, తీవ్రవాదం, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. అమెరికాను సంతృప్తి పరచడానికే పాక్ మాజీ సైనిక పాలకులు జియా–ఉల్–హక్, పర్వేజ్ ముషారఫ్ ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో చేరారని పేర్కొన్నారు. మనం ఎదుర్కొన్న నష్టాలను ఎప్పటికీ భర్తీ చేయలేమని.. పాకిస్తాన్ చేసిన తప్పులను తిరిగి మార్చలేనివి అని అన్నారు. ఇటీవల అమెరికాతో పాక్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు వ్యతిరేకంగా పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు
## భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్



హైదరాబాద్,ఫిబ్రవరి11(ఆర్ఎన్ఎ): మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఖీఆఅబ) బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు .హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

జగనణమన కంటే
ముందే వందేమాతరం
ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(నినాదం):** అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది.ఈ మేరకు బుధవారం కేంద్రహోంమంత్రిత్వశాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమ యంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపిం చాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవస రం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపంమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించను న్నారు.ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాత రాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వ హిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చర ణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్య్ర పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్య్రానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

500 మంది నుంచి
270 కోట్లు వసూళ్లు
ఎనిమిదేళ్లయినా
అతీగతీ లేని ప్రాజెక్టు
ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు



**హైదరాబాద్, (నినాదం):** ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్టక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷–లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷–లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎలాట్ల కొనుగోలుదారులకు ఎ÷–లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఎ÷–లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఎ÷–లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్షచి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు. తమకు డబ్బులు ఇస్తామని చెప్పి నమ్మించి.. కొందరి చేత కేసులు విత్ డ్రా చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## ఆహార భద్రతకు చిరునామా..
## జాతీయ చౌక ధరల దుకాణాలు




పేదలుకు ఆహార పదార్థాలను కొద్ది మొత్తంలో సబ్సిడీ ధరలకు సరఫరా చేయడంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ముఖ్య పాత్రను పోషిస్తుంది. దేశంలో ఆహార భద్రత గురించి తీసుకున్న చర్యల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమైన అంశం. ఇండియన్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పిడిఎస్) అనేది భారతదేశంలోని పేదలకు సబ్సిడీ ఆహారాన్ని పంపిణీ చేసే జాతీయ ఆహార భద్రత వ్యవస్థ. ప్రధాన వస్తువులలో గోధుమలు, బియ్యం, పంచదార, కిరోసిన్ ఉన్నాయి. పిడిఎస్ కింద నిత్యవసర వస్తువులను తక్కువ ధరలకు విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుంది. 1999 – 2000 సంవత్సరాలకు సంబంధించిన సమాచారాన్ని బట్టి ఎన్ఎస్ఎస్ఓ 32 శాతం భారత గ్రామీణ కుటుంబాలు బియ్యం కొనుగోలుకు 17 శాతం మంది గోధుమల కొనుగోలుకు చేరువగా ఉన్నట్లు వెల్లడవుతుంది. ఈ విషయంలో రాష్ట్రాల మధ్య చాలా తేడాలు న్నాయి. వారికి సంబంధించి తమిళనాడులో 75% నుంచి పశ్చిమబెంగాల్ లోని 17 శాతం మధ్య గోధుమలు ఆహారంగా తీసుకునే రాష్ట్రాలు మినహాయించి గోధుమ విషయంలో బియ్యం ఆహారంగా తీసుకునే రాష్ట్రాలను మినహాయించి గుజరాత్లో 34 శాతం నుంచి పంజాబ్లో జీరో పాయింట్ 21 మధ్య ఉంది. బీహార్ మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్లో ప్రజా పంపిణీ వ్యవస్థ సౌలభ్యత చాలా తక్కువగా ఉంది.

**తెలంగాణలోప్రజా పంపిణీ వ్యవస్థ:** తెలంగాణలోని ప్రజా పంపిణీ వ్యవస్థ సుమారు 17వేల రేషన్ దుకాణాల నెట్వర్క్ ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు అవసరమైన ఆహార ధాన్యాలు మరియు అపరాలు అందిస్తుంది. ఈ వ్యవస్థ సామాజిక ఆర్థిక స్థితి ఆధారంగా రేషన్ కార్డుల వర్గీకరణ ప్రకారం దారిద్రరేఖకు దిగవన ఉన్న కుటుంబాలు సబ్సిడీ రేట్లు గరిష్ట ప్రయోజనాన్ని పొందుతున్నారు.ప్రజల ఆహార అవసరాలు తీర్చడంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుంది. అఖిల భారత స్థాయిలో 1993 మరియు 1994లో గ్రామీణ ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ కారణంగా బియ్యం వినియోగం 9.4% గ్రామీణ ప్రాంతాలలో గోధుమలు పట్టణాల్లో బియ్యం గోధుమల వినియోగం వాటా 5.6% గా 14.2%గా 9.2%గా ఉన్నాయి. కేరళ గుజరాత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తమిళనాడులో ఈ వాట అత్యధికంగా ఉంది.

**ఆహార నిల్వలు:** దేశంలో ఆహార నిల్వలు 2002లో 65 మిలియన్ టన్నులు పెరిగాయి. ఆహార సబ్సిడీ 30 వేల కోట్లకు చేరింది. అయినా ఆకలి పౌష్టిక ఆహార లోపం సమస్యలున్నాయి. భారతదేశంలోని స్త్రీలలో సగం మంది పిల్లలు 70 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఒరిస్సాలోని కలహండి, బోలంగిర్ కోరాపుట్ ప్రాంతంలో దేశంలోనే అత్యంత ఆహార భద్రత కలిగిన ప్రాంతంగా ఉంది. భారత రాజ్యాంగం మూడవ ప్రకరణలో ప్రజలకు ప్రాథమిక హక్కులను కల్పించింది. నాలుగవ ప్రకరణలో ప్రభుత్వానికి ఆదేశ సూక్తులను ప్రతిపాదించింది. పేదలు, అనగారిన వర్గాల వారి ఆహార భద్రతను మెరుగుపరచడం ప్రభుత్వం యొక్క విధి. ప్రజా పంపిణీ వ్యవస్థ లేదా జాతీయ చౌక ధరల విధానం పౌష్టికాహార కార్యక్రమాలు ప్రత్యక్ష ఉపాధి కల్పనా కార్యక్రమాలు అంత్యోదయ మొదలైన ప్రభుత్వ పథకాల సమర్థత అమలు పేదలకు అట్టడుగు వర్గాలకు ఆహారాన్ని అందించడంలో కొంతమందికి అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యక్షంగా ఆహార సరఫరా లేదా తగిన వనరులు సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఆహార హక్కును ఆరోగ్య హక్కు విద్య హక్కు పనిహక్కులతో అనుసంధానం చేయడం ప్రధానం.

**దేశంలో చౌక ధర దుకాణాల పాత్ర:** భారతదేశంలో కుటుంబ స్థాయిలో ఆహార భద్రత మెరుగుపరిచే చర్యలలో చౌక ధర దుకాణాల పాత్ర ముఖ్యమైనది. ప్రజా పంపిణీ వ్యవస్థలో అత్యవసరమైన వస్తువులైన పంచదార, బియ్యం, గోధుమలు, వంట నూనెలు, అపరాలు, మొదలైన వాటిని చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకు లభింపజేస్తుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రపంచంలోనే ఉత్తమమైన పంపిణీ వ్యవస్థలలో అత్యంత విశ్వసనీయమైంది. 1997 వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ అందరికీ అందుబాటులో ఉంది. ఎంపిక చేసిన వర్గాలకు అత్యవసర వస్తువులను అందించే లక్ష్యిత ప్రజా పంపిణీ వ్యవస్థ 1997లో ప్రారంభించబడింది. ఈ పథకం కింద దారిద్య రేఖకు దిగువగా ఉన్న కుటుంబాలకు ప్రత్యేక కార్డుల ద్వారా ఆహార ధాన్యాలను దారిద్యరేఖకు ఎగువగా వారి కంటే తక్కువ ధరలకు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఆహార భద్రత సాధించడానికి తీసుకున్న చర్యలు ప్రజా పంపిణీ కీలకమైంది. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ఆహార కొరత ఏర్పడినప్పుడు ధరల నియంత్రణకు ప్రభుత్వం రేషనింగ్ చేపట్టింది. రేషనింగు లో చట్టబద్ధమైన రేషనింగ్ అనియత రేషనింగ్ వ్యవస్థలుగా విభజించబడింది. ఈ విధంగా భారత దేశంలో చౌక ధరల దుకాణాల ద్వారా (ప్రజా పంపిణీ వ్యవస్థ) పేదలకు ఆహార పదార్థాలను కొద్ది మొత్తంలో సబ్సిడీ ధరలకు సరఫరా చేయడంతో భారతదేశంలోని అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు ముఖ్యంగా దారిద్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న గొప్ప పథకాలలో ఈ పథకం ప్రగతి పదం... జనహితం... మన తెలంగాణ... ప్రజా పంపిణీ వ్యవస్థ అని అనడంలో సందేహం లేదు.



**పందిరి శ్రీనివాసులు,**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె**
**(జర్నలిజం) పిజిడిసిజె (జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ**

# గుడి గోపురాలకు కోట్లు.. బడి గోడలకు చిల్లులు!

## పాలకులారా, ఇది ఏ రకమైన అభివృద్ధి?

(బడి గంటను మింగేసిన రియల్ ఎస్టేట్ రొద: అక్షరాస్యతపై ప్రభుత్వాల అప్రకటిత యుద్ధం!)



**అభివృద్ధి ముసుగులో విద్యా విధ్వంసం**

నేటి ఆధునిక భారతదేశంలో అభివృద్ధి అనే పదానికి అర్థం పూర్తిగా మారిపోయింది. ఆకాశహర్మ్యాలు, మెరిసే తారు రోడ్లు, రంగురంగుల వెంచర్లు ఉంటేనే అభివృద్ధి అని పాలకులు భ్రమపడుతున్నారు. కానీ ఈ కాంక్రీట్ వనాల మధ్య జాతి భవిష్యత్తును నిర్మించే 'అక్షరం' మాత్రం అనాథగా మారుతోంది. ఒకవైపు దేశం ప్రపంచ స్థాయికి వెళ్తుందని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు, మరోవైపు సామాన్యుడికి అందాల్సిన కనీస విద్యా హక్కును కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారు. గల్లీకి ఒక గుడి, వెంచర్‌కు ఒక పార్కు వెలుస్తున్నాయి కానీ, వందలాది కుటుంబాలు నివసించే చోట ఒక ప్రభుత్వ బడి జాడ లేకపోవడం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకే పట్టిన గ్రహణం. విజ్ఞానం కంటే వినోదానికి, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తున్న తీరు చూస్తుంటే దేశం ఎటు వెళ్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**గుళ్ళు గోపురాల ఆర్భాటం – బడుల నిర్వేదం**

ప్రభుత్వాలకు ఆధ్యాత్మికత మీద ఉన్న శ్రద్ధ అక్షరం మీద లేకపోవడం ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం. ఆధ్యాత్మికత అనేది మనిషి అంతర్గత శాంతి కోసం ఉండాలి, కానీ అది విద్యా హక్కును మింగేసే స్థాయికి చేరకూడదు. నేడు వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని గుళ్ళు, గోపురాల నిర్మాణానికి, వాటి పునరుద్ధరణకు ఖర్చు చేస్తున్న పాలకులు, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోవడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక ఆలయాన్ని నిర్మిస్తే అది ఒక వర్గానికో లేదా ఒక ప్రాంతానికో పరిమితం కావచ్చు, కానీ ఒక పాఠశాలను నిర్మిస్తే అది తరతరాల అజ్ఞానాన్ని రూపుమాపి, దేశాభివృద్ధికి బలమైన బాటలు వేస్తుంది. గుడి కంటే బడి మిన్న అన్న విజ్ఞుల మాటలను తుంగలో తొక్కి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే భక్తిని వాడుకుంటున్న తీరు గర్హనీయం. గోపురాలు ఎత్తుగా పెరుగుతున్నా, పేదవాడి చదువు మాత్రం పాతాళానికి పడిపోతోంది.

**వెంచర్ల వెల్లువలో విస్మరణకు గురవుతున్న విద్య**

రియల్ ఎస్టేట్ వ్యాపారం నేడు ఒక మాఫియాలా విస్తరిస్తోంది. అపార్ట్‌మెంట్లు, భారీ వెంచర్లు వెలుస్తున్నప్పుడు ప్రభుత్వం సులభంగా లేఅవుట్ అనుమతులు ఇస్తోంది. ఆ నిబంధనల ప్రకారం ఓపెన్ స్పేస్‌లో పార్కులు ఉండాలి, సామాజిక భవనాలు ఉండాలి. కానీ, ఎక్కడైనా ఒక ప్రభుత్వ పాఠశాల కోసం స్థలాన్ని కేటాయించాలనే నిబంధనను ప్రభుత్వం గట్టిగా అమలు చేయడం లేదు. జనాభా లెక్కల ప్రకారం ప్రతి రెండు వేల మందికి ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాలనే చట్టం కేవలం కాగితాలకే పరిమితమైంది. వందల ఎకరాల్లో వెంచర్లు వేస్తున్న వారు పార్కులు మరియు గుళ్ళు కట్టి, చదువు కోనే శక్తి లేని పేదలను పూర్తిగా విస్మరిస్తున్నారు. దీనివల్ల మధ్యతరగతి మరియు పేద ప్రజలు తమ రక్తాన్ని అమ్ముకొని కార్పొరేట్ స్కూళ్లలో లక్షలాది రూపాయల ఫీజులు కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కు కావడం వల్లే సామాన్యుడికి ప్రభుత్వ విద్య అందని ద్రాక్షలా మారుతోంది.

**ప్రైవేటీకరణ కుట్ర –పాలకుల వైఫల్యం**

ప్రభుత్వ పాఠశాలలు లేని చోట సహజంగానే ప్రైవేట్ విద్యాసంస్థలు రాజ్యమేలుతాయి. ఇది ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్న వ్యవస్థీకృత కుట్రగా భావించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రైవేట్ పెట్టుబడిదారులకు ఎర్రటి కార్పెట్ పరుస్తోంది. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలలో ప్రభుత్వ బడులు నిర్మించకపోవడం, ఉన్న బడుల్లో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ జైళ్లలోకి నెట్టబడుతున్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి, నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాల్సిన బాధ్యతను పాలకులు పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ప్రపంచ అక్షరాస్యత రేటులో భారతదేశం వెనుకబడిపోవడమే కాకుండా, విద్య అనేది కేవలం ధనవంతులకు మాత్రమే దక్కే విలాసంగా మారుతోంది. ఇది సమాజంలో మేధోపరమైన అసమానతలకు దారితీస్తోంది.

**కేరళ నమూనా – ఒక మౌన సవాల్**

దేశంలో అక్షరాస్యతలో కేరళ అగ్రస్థానంలో నిలవడానికి ప్రధాన కారణం అక్కడి ప్రభుత్వం విద్యకు ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యత. వారు గుళ్ళు, గోపురాల కంటే బడిని పవిత్రంగా భావించారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు నాణ్యమైన విద్యా సౌకర్యాలను ఉచితంగా అందించడం వల్ల అక్కడ సమాజం విజ్ఞానవంతంగా తయారైంది. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ సంస్థలకు సవాల్ విసిరేలా అభివృద్ధి చెందాయి. మరి కేరళలో సాధ్యమైనది మిగిలిన రాష్ట్రాల్లో ఎందుకు సాధ్యం కావడం లేదనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. పాలకులకు ప్రశ్నించే గొంతుకల కంటే, మూఢనమ్మకాల్లో మునిగిపోయే అంధులే కావాలని ప్రస్తుత రాజకీయ పోకడలు స్పష్టం చేస్తున్నాయి. విద్యపై పెట్టే పెట్టుబడిని వృథాగా భావించడం పాలకుల అవివేకానికి నిదర్శనం.

**అయోమయంలో భవిష్యత్తు – గందరగోళం**

చివరికి మనం ఎటు వైపు ప్రయాణిస్తున్నాం అనే విషయంలో ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. అపార్ట్‌మెంట్లు పెరగడం, వెంచర్లు రావడం అభివృద్ధికి సూచికే కావచ్చు, కానీ అక్కడ జ్ఞానాన్ని పంచే బడి లేకపోవడం వినాశనానికి సంకేతం అని గుర్తించలేకపోతున్నాం. పార్కులో ఆడుకోవడానికి స్థలం ఉంది, గుడిలో మొక్కుకోవడానికి స్థలం ఉంది, కానీ చదువుకోవడానికి మాత్రం ప్రభుత్వ బడి లేదు. ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక ప్రైవేట్ శక్తుల విజయమా అనే అయోమయం నెలకొంది. ఒకవైపు డిజిటల్ విప్లవం గురించి, టెక్నాలజీ గురించి మాట్లాడుతుంటే, మరోవైపు పేద పిల్లవాడు బడికి దూరమవుతున్నాడన్న నిజాన్ని మనం ఎలా అంగీకరించాలి? ఈ అయోమయ స్థితి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో దేశంలో అక్షరాస్యత గ్రాఫ్ పడిపోవడమే కాకుండా, సమాజం విజ్ఞాన రహితంగా మారే ప్రమాదం ఉంది. మేధస్సు లేని జనాభా దేశానికి ఆస్తి కాదు, భారంగా మారుతుంది.

**మన పాలకులకు హెచ్చరిక!**

అక్షరం ఆగిపోతే దేశం ఆగిపోతుంది. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, గుళ్ళు గోపురాల కంటే ముందు బడులను, ఉపాధ్యాయ నియామకాలను అత్యవసర ప్రాధాన్యతగా తీసుకోవాలి. వెంచర్ అనుమతులలో పాఠశాల స్థలాన్ని తప్పనిసరి చేయాలి. సామాన్యుడికి ఉచిత విద్యను అందించని ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటుంది? ఇప్పటికైనా పాలకులు తమ ప్రాధాన్యతలను మార్చుకోకపోతే, అక్షరాస్యతలో వెనుకబడిన దేశంగా భారతదేశం చరిత్రలో మిగిలిపోతుంది. రాబోయే తరాలు తమ చదువును తాకట్టు పెట్టిన పాలకులను ఎన్నటికీ క్షమించవు.



**–వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## ఖర్జూరం.. బాదం..
# ఏది మేలు ?



శీతాకాలంలో శరీర రోగనిరోధక శక్తి బలహీనపడటం సర్వసాధారణం. ఫలితంగా శరీరం కాలానుగుణ వ్యాధులకు ఎక్కువగా గురవుతుంది. అందువల్ల ఈ సీజన్‌లో రోగనిరోధక శక్తిని పెంచే, శరీరాన్ని లోపల నుంచి వెచ్చగా ఉంచే ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం. అందుకే ఆరోగ్య నిపుణులు ఖర్జూరం, బాదం వంటి డ్రై ఫ్రూట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. రెండూ ఆరోగ్యకరమైనవి. కానీ వాటి ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి. కాబట్టి రెండింటిలో ఏది మంచిది? వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనే విషయాలు ఈ కింద తెలుసుకోండి..



### శీతాకాలంలో ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

ఖర్జూరాలలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. ఉదయం 2 నుంచి 3 ఖర్జూరాలు తినడం వల్ల అలసట తగ్గుతుంది. అంతే కాదు ఖర్జూరాలలో ఇనుము అధికంగా ఉంటుంది. శీతాకాలంలో వచ్చే బలహీనత, హిమోగ్లోబిన్ లోపాన్ని నివారిస్తుంది. వాటిలోని ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఇది కాకుండా ఖర్జూరాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కానీ ఈ ప్రయోజనాలను మితంగా తీసుకోవడం ద్వారా పొందవచ్చు.

### బాదం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

బాదం శరీరానికి తక్షణ శక్తిని అందించదు. కానీ అవి ఎక్కువ కాలం పాటు స్థిరమైన శక్తిని అందించడంలో సహాయపడతాయి. వాటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ కంటెంట్ శీతాకాలంలో శరీరాన్ని బలంగా, వెచ్చగా ఉంచడంలో సహాయపడతాయి. బాదంలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చలి కాలంలో పొడి చర్మాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇవి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. అంతే కాదు బాదం మెదడు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయం తినడం వల్ల శరీరం లోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది.

### ఖర్జూరం, బాదం.. శీతాకాలానికి ఏది మంచిది?



శీతాకాలంలో ఖర్జూరాలు, బాదం రెండూ ఆరోగ్యకరమైనవి. ఖర్జూరాలు జలుబు, అలసటతో ఉన్నవారికి మంచివి. ఎందుకంటే అవి తక్షణ శక్తిని అందిస్తాయి. శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయపడతాయి. కానీ దీర్ఘకాలిక శక్తి, రోగనిరోధక శక్తి మొత్తం ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉండేదుకు బాదం తినడం మంచిది. అయితే రెండింటినీ ఆహారంలో చేర్చుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉదయం 10-12 నానబెట్టిన బాదం తినడం జీవనశైలిలో అలవాటు చేసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది

# పుట్టగొడుగులు చికెన్ కర్రీ..

## కూరల్లో అదిరిపోయే కాంబో.. తింటే వదిలిపెట్టరు!



కావాల్సిన పదార్థాలు : అర కిలో చికెన్, పుట్టగొడుగులు గ్రాములు, చిన్న ఉల్లిపాయ, టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి , అర టీ స్పూన్ పసుపు, అర టీ స్పూన్ కారం, అర టీ స్పూన్ ధనియాల పొడి, ఒక టీస్పూన్, గరం మసాలా, రుచికి ఉప్పు, 2 టేబుల్ స్పూన్స్ నూనె టేబుల్ స్పూన్లు, కొత్తిమీర.

ముందుగా పుట్టగొడుగులను తీసుకుని వాటిని బాగా శుభ్ర పరచుకోవాలి. ఆ తర్వాత మళ్ళీ వాటిని ఉప్పుతో ఇంకోసారి శుభ్రపరచండి. అలాగే, చికెన్‌ను నీటితో కడిగి పక్కన పెట్టుకోండి.

స్టవ్ వెలిగించి పాన్‌లో ఆయిల్ వేసి ఆ తర్వాత పుట్టగొడుగులను వేసి రంగు మారే వరకు బాగా వేయించాలి. వాటిని పక్కన పెట్టి చికెన్ ముక్కలను తీసుకుని పసుపు, ఉప్పు వేసి బాగా వేయించాలి.

ఇప్పుడు మళ్ళీ అదే పాన్‌లో ఆయిల్ వేసి ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. ఇప్పుడు టమోటా



ముక్కలు తీసుకుని ఉప్పు, కారం, అన్ని రకాల మసాలా పొడులు వేసి బాగా ఉడికించాలి.

చివర్లో ముందుగా వేయించి పక్కన పెట్టుకున్న చికెన్, మష్రూమ్ ముక్కలను దీనిలో వేసి కలపాలి. గ్రేవీ కావాలనుకునేవారు కొద్దిగా నీళ్లు పోసి బాగా ఉడికించండి. అలా 10 నిముషాలు అలా ఉంచి దించేయండి. అంతే వేడి వేడి చికెన్, పుట్టగొడుగులు కూర రెడీ.

# ఎల్‌టీఐమైండ్‌ట్రీ ఇక ఎల్‌టీఎం లిమిటెడ్

నినాదం మార్కెట్

**దిల్లీ:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ ఎల్‌టీఐమైండ్‌ట్రీ పేరు మారింది. ఇకపై ఎల్‌టీఎం లిమిటెడ్‌గా వ్యవహరించనున్నారు. ఎల్‌అండ్‌టీ ఇన్ఫోటెక్, మైండ్‌ట్రీ విలీనం తర్వాత ఎల్‌టీఐమైండ్‌ట్రీ అవతరించిన సంగతి తెలిసిందే. తదుపరి దశ వృద్ధికి సంసిద్ధతను తెలియజేసేలా ఈ మార్పు చేసినట్లు ఎల్‌అండ్‌టీ గ్రూప్ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. “నేటి నుంచి మా బ్రాండ్ పేరు ఎల్‌టీఐమైండ్‌ట్రీ నుంచి కి మారుతోంది. విలీనం తర్వాత అనేక సంవత్సరాలుగా ఒకే కంపెనీగా విజయవతంగా పనిచేస్తూ ప్రపంచ శక్తి కేంద్రంగా అవతరించాం. మా ఆకాంక్షలను, మా వ్యూహాత్మక ప్రాధాన్యాలకు అనుగుణంగా ఉండేందుకు రిఫ్రెష్డ్ గుర్తింపులో భాగంగా ఈ మార్పు చేపట్టాం” అని కంపెనీ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ వేణు లంబు వాటాదారులనుద్దేశించి మాట్లాడారు. ఎల్‌అండ్‌టీ ఇన్ఫోటెక్, మైండ్‌ట్రీ 2022లో విలీనం అయ్యాయి. ప్రస్తుతం ఈ సంస్థ 40 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 87 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కారణంగా మూడు రోజుల పాటు వరుస లాభాలు చవిచూసిన సూచీలు.. నేడు మోస్తరు శ్రేణిలోనే కదలాడాయి. ముఖ్యంగా ఐటీ, ఎఫ్‌ఎంసీజీ షేర్లలో అమ్మకాల వల్ల సూచీలపై ఒత్తిడి పడింది.

సెన్సెక్స్ ఉదయం 84,339.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,273.92) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,081.25 - 84,487.34 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 40.28 పాయింట్ల నష్టంతో 84,233.64 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 18.70 పాయింట్ల లాభంతో 25,953.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటెర్నెల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ, ఇండిగో, ట్రెంట్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5070 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# రాజ పోషకాలు రాగులు..

## ఇక రోజంతా అద్భుతమే..



**ఇది అత్యంత ఆరోగ్యకరమైన పౌష్టికాహారం.. రాగిజావ.. అద్భుతమైన శక్తిని ఇస్తుంది. అంతేకాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఎముకలను బలోపేతం చేస్తుంది.. బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది. ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉండవచ్చు.. ముఖ్యంగా బలహీనంగా ఉన్నవారికి లేదా ఎక్కువ కష్టపడి పనిచేసేవారికి ఇది ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్..**

రాగి జావ వంటకాలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడినవి. నేటి తరం ఆహారపు అలవాట్లలో ప్రోటీన్ కొరత సాధారణం అయిన నేపథ్యంలో, ఈ రాగి జావను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వలన శరీరానికి అవసర మైన పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. రాగిలో పుష్కలంగా ఉండే ఫైబర్, కార్బోహైడ్రేట్స్, కాల్షియం సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది శరీరానికి తక్షణ శక్తినిచ్చి, ఎముకలను ఉక్కులా దృఢంగా మారుస్తుంది.

రాగి జావ, మజ్జిగ రాగి జావలను తయారుచేసుకుని తాగవచ్చు.. ఈ రెండు రకాల జావలు పిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా తీసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి లేదా నీరసంగా, బలహీనంగా అనిపించేవారికి ఈ రాగి జావ ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఉదయం టిఫిన్ చేయలేని లేదా ఏమి చేయాలని తోచని సమయాల్లో ఈ రాగిజావను సులభంగా తయారు చేసుకుని తీసుకోవచ్చు. ఇది భోజనం సమయం వరకు ఆకలిని కూడా నియంత్రిస్తుంది.



రాగి జావను పలు రకాలుగా తయారు చేసుకోవచ్చు.. స్వీట్ లేదా స్వీట్ లేకుండా తయారు చేసుకోవచ్చు.. కొంచెం బెల్లం లేదా ఉప్పు ఇంకా పాలు లేదా మజ్జిగ కలుపుకుని తాగవచ్చు..ఈ మజ్జిగ జావను ఉల్లిపాయ కాంబినేషన్ తో తీసుకుంటే చాలా రుచికరంగా ఉంటుంది.

ఈ రెండు రకాల రాగి జావలు కేవలం టేస్టీగా ఉండడమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నీరసం, బలహీనత వంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా వీటిని తమ డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### రాగి జావ తయారీ విధానం..



మొదటగా ఒక పెద్ద గిన్నెలో మూడు టేబుల్ స్పూన్ల రాగి పిండిని తీసుకుని, కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ పిండి ముద్దలు లేకుండా బాగా కలపాలి. ఆ తరువాత, మరో రెండు గ్లాసుల నీళ్లు కలిపి (మొత్తం మూడు గ్లాసుల నీళ్లు), పిండి పలుచగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్టవ్ మీద పెట్టి, జావ అడుగంటకుండా మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించాలి. మూడు నుండి నాలుగు నిమిషాల్లో జావ మరగడం ప్రారంభమవుతుంది. పైన వచ్చే నురుగును తీసివేయాలి. జావ కాస్త చిక్కబడే వరకు మూడు నుండి నాలుగు నిమిషాలు మరిగించి, ఐదారు సార్లు రోలింగ్ బాయిల్ అయిన తరువాత స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తరువాత ఇది మరింత చిక్కబడుతుంది.

# శాంసంగ్ అన్‌ప్యాక్డ్ ఈవెంట్ తేదీ ఖరారు..

## ఏమేం రాబోతున్నాయ్?




దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ శాంసంగ్ మెగా ఈవెంట్‌కు సిద్ధమైంది. గెలాక్సీ అన్‌ప్యాక్డ్ 2026 పేరిట ఏటా నిర్వహించే ఈవెంట్ తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 25న నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ ఈవెంట్‌లో ఎస్26 సిరీస్ స్మార్ట్‌ఫోన్లను ఆవిష్కరించనుంది. ప్రీ రిజర్వేషన్లను కూడా ప్రారంభించింది.

ఫిబ్రవరి 25న శాన్‌ఫ్రాన్సిస్కోలో గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. అంటే భారత్ కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలకు ఈవెంట్ మొదలవుతుంది.

శాంసంగ్.కామ్, శాంసంగ్ న్యూస్‌రూమ్, యూట్యూబ్ ఛానెళ్లలో ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించొచ్చు. రూ.999 చెల్లించి గెలాక్సీ ప్రీ రిజర్వ్ వీఐపీ పాస్ తీసుకుంటే కొత్త గెలాక్సీ ఫోన్ల కొనుగోలు సమయంలో రూ.5 వేలు విలువైన ఈ-స్టోర్ వోచర్‌ను పొందొచ్చు.

ఇక స్మార్ట్‌ఫోన్ల విషయానికొస్తే.. ఎస్26 సిరీస్‌లో మొత్తం మూడు ఫోన్లు రాబోతున్నాయి. శాంసంగ్ గెలాక్సీ ఎస్26, ఎస్26ం, ఎస్ 26 అల్ట్రా పేరిట వీటిని తీసుకువస్తున్నారు. ‘తదుపరి తరం ఫోన్లతో మీ రోజువారీ జీవితం సులభతరం కానుంది’ అని శాంసంగ్ తన ప్రకటనలో పేర్కొంది. దీనిబట్టి ఎస్26 సిరీస్ ఫోన్లలో ఏఐ ఫీచర్లపై దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. స్మార్ట్‌ఫోన్లతో పాటు శాంసంగ్ బడ్స్ 4, గెలాక్సీ బడ్స్ 4 ప్రో మోడళ్లను కూడా ఆవిష్కరించినట్లు తెలుస్తోంది.

## ఆకాశ ఎయిర్‌లైన్స్
# సహ వ్యవస్థాపకుడు
### ప్రవీణ్ అయ్యర్ రాజీనామా



ఆకాశ ఎయిర్‌లైన్స్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ప్రవీణ్ అయ్యర్ తన పదవికి రాజీనామా చేశారు. దాదాపు ఐదేళ్లుగా ఆకాశ ఎయిర్‌లో కొనసాగుతున్న ఆయన కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భాగంగా వైదొలుగుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. అధికారాలు, బాధ్యతలు సక్రమంగా బదిలీ జరిగేందుకు ఏప్రిల్ 30 వరకు ఆయన తన పదవిలో కొనసాగుతారని పేర్కొంది. ఆకాశ ఎయిర్ నుంచి ఉన్నత స్థాయి వ్యక్తులు వైదొలగడం ఇటీవల కాలంలో ఇది రెండోది. మరో సహ వ్యవస్థాపకురాలు నీలు ఖత్రి గతేడాది అక్టోబర్‌లో రాజీనామా చేశారు.

2022 ఆగస్టు 7న ఆకాశ ఎయిర్‌లైన్స్ ప్రారంభమైంది. సంస్థ వ్యవస్థాపకుడు వినయ్ దుబె సీఈఓగా వ్యవహరిస్తున్నారు. అయ్యర్ రాజీనామాతో ప్రస్తుతం నలుగురు సహ వ్యవస్థాపకులు మిగిలారు. ఆకాశ ఎయిర్‌లైన్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల్లో ఒకరైన అయ్యర్ వైదొలగడంతో.. చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా ఉన్న ఆదిత్య చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పదవికి అర్హులైన అభ్యర్థుల కోసం ఆకాశ ఎయిర్ అన్వేషణ మొదలుపెట్టింది.

ఆకాశ ఎయిర్‌లైన్స్ నిర్మాణంలో అయ్యర్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా సీఈఓ వినయ్ దుబె పేర్కొన్నారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం 33 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలను నడుపుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి విమానయాన సంస్థలు మొత్తంగా కలిపి రూ.5,289.73 కోట్ల నష్టాన్ని ప్రకటించగా.. ఆకాశ ఎయిర్‌కు రూ.1986.25 కోట్ల నష్టం వచ్చినట్లు కేంద్రం ఇటీవల రాజ్యసభకు తెలిపింది. అలాగే, గడిచిన రెండేళ్లలో విమానయాన సంస్థలకు 352 షోకాజ్ నోటీసులు జారీ చేయగా.. అందులో 17 ఆకాశ ఎయిర్ అందుకుంది.


# పచ్చసొనను పారేస్తున్నారా?

## షాకింగ్ హెల్త్ సీక్రెట్!



**నిజానికి మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌లో దాదాపు 85% మన కాలేయమే సొంతంగా తయారు చేసుకుంటుంది. మనం తినే ఆహారం ద్వారా వచ్చే కొలెస్ట్రాల్ ప్రభావం చాలా తక్కువ.**

గుడ్డు పచ్చసొనలో విటమిన A, విటమిన్ ఇ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. కేవలం ఎగ్ వైట్ మాత్రమే తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ పెరిగే అవకాశం ఉందని, పచ్చసొనతో కలిపి తీసుకున్నప్పుడే అది పూర్తి స్థాయి పోషకాహారంగా మారుతుందని **నిపుణులు** వివరిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.



**కొలెస్ట్రాల్ వెనుక అసలు కథ**

కొలెస్ట్రాల్ అనగానే అది చెడ్డదని మనం భావిస్తాం, కానీ హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు పనితీరుకు రోగనిరోధక శక్తికి ఇది ఎంతో అవసరం. గుడ్డులోని కొలెస్ట్రాల్ వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే మనం ఆహారం ద్వారా కొలెస్ట్రాల్ తీసుకున్నప్పుడు, శరీరం తన సొంత తయారీని తగ్గించుకుని సమతుల్యం చేస్తుంది. ఒకవేళ కొలెస్ట్రాల్ పెరిగినా, అది హెచ్‌డీఎల్ అనే ‘మంచి కొలెస్ట్రాల్’నే పెంచుతుంది, ఇది గుండెకు రక్షణగా నిలుస్తుంది.

### ముప్పు ఎక్కడ ఉంది?

**గుండెకు హాని కలిగించేది గుడ్డులోని కొలెస్ట్రాల్ కాదు.. మనం తినే ట్రాన్స్ ఫ్యాట్స్ అధిక సాచురేటెడ్ ఫ్యాట్స్. సరైన వ్యాయామం లేకపోవడం, ధూమపానం , జన్యుపరమైన కారణాలే హానికరమైన ఎల్‌డీఎల్ పెరగడానికి ప్రధాన కారణం. కాబట్టి, సమతుల్య ఆహారంలో భాగంగా గుడ్డును పూర్తిగా తీసుకోవడం వల్ల ఎటువంటి ముప్పు లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.**

## ఉచిత కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన బొంతు శ్రీదేవి యాదవ్




**కాప్రా, ఫిబ్రవరి 11 (నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని విద్యా మారుతీ నగర్ కాలనీలో యాహ్వే-జీరే గ్రేస్ ట్రస్ట్ చైర్మన్ వి. మాథ్యూ, కోశాధికారి వి. మెర్సీ ప్రియ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కుట్టు విద్య ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

## మల్లికార్జున స్వామి జాతర గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ మెట్కాని గూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర వేడుకల గోడపత్రిక ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వీధి దీపాలతో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ను ఆలయ అభివృద్ధి కమిటీ కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు సహకరిస్తానని భరోసా ఇచ్చినట్లు ఫాక్స్ డైరెక్టర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పరుష శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, గోపాల్ యాదవ్, యాదగిరి యాదవ్, పి.సత్యనారాయణ యాదవ్, పి.నాగేష్ యాదవ్, పి.ఆంజనేయులు యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 11 (నినాదం) :** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని కృష్ణానగర్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ పోచమ్మ నాగ దేవతల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సాయన్న, అధ్యక్షులు రామచంద్రమూర్తి, సెక్రటరీ పల్లె శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు మల్లారెడ్డి, అంజయ్య గౌడ్, రాజయ్య, బాలయ్య గౌడ్, చారి, కిష్టారెడ్డి, ఎల్లయ్య గౌడ్, జయమ్మ, సుజాత, కృష్ణవేణి, అనిత, నాగలక్ష్మి మరియు మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, మస్త మణి, ధనరాజ్ గౌడ్ మరియు బీజేపీ డివిజన్ అధ్యకులు రాంప్రదీప్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంథం నాగేశ్వరరావు, కాసం మహిపాల్ రెడ్డి, నెమురి మహేష్, వంజరి ప్రవీణ్ కరిపే, బోదాసు లక్ష్మీనారాయణ, మధు ముదిరాజ్, మల్లేష్ గౌడ్, దేవేందర్ కుమార్, నవీన్, కుమార్, హరినాథ్ రెడ్డి, దామెర కుమార్, నగేష్ , శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 11 (నినాదం):** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలోని పోలింగ్ బూతులలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ను సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. బుధవారం ఉదయం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఆలియాబాదులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, మూడుచింతలపల్లి లోని జగ్గన్ గూడ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటిలోని రాజబొల్లారంలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో నిర్వహిస్తున్న ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, అబ్జార్వర్ లు తనిఖీ చేసారు. బూతులలో పోలింగ్ విధానాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మంది ఓటు వేసారని ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసారా అని, వీల్ చైర్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అధికారులను అడిగి



తెలుసుకున్నారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటు వేయడానికి వీల్ చైర్ లో



వచ్చిన వృద్దురాలితో మీ పేరు ఏమిటి, ఎంత వయసు అని కలెక్టర్ అడుగగా, తన పేరు కిష్టమ్మ, తన వయసు 65 సంవత్సరాలని ఓటు వేయడానికి వచ్చానని ఆనందంగా తెలియజేసింది.

# కీసర బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు





### మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్

**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 11 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కీసరగుట్టలో శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్ సూచించారు. రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసర గుట్ట మీద జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షించేందుకు బుధవారం కీసర డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతతో కలిసి కీసరగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 13వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం ఎత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్స కై అవసరమైన సిబ్బంది మందులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుత ఎండాకాలం తరుణంలో త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. దైవదర్శనానికి వచ్చే వృద్ధులు దివ్యాంగులకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పించాలని జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధిత శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాలలో జాతరలో పూజ సామాగ్రి ఆహార పదార్థాల నుండి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించిన ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చొరవ తీసుకోవాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. సి లక్ష్మణ్, డిఈలు మాధవాచారి, సంతోష్, అనిల్, అఖిల్, ఏఎంసీ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపోల్స్

- 18 వార్డుల్లో 81శాతం పోలింగ్..
- పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుదీర్‌బాబు

**చేవెళ్ల, ఫిబ్రవరి 11(నినాదం):** కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాల్ కు నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓటర్లు - 25,371/- ఓటర్లు ఉండగా 20,531/- ఓట్లు పోలయ్యాయి. ఉదయం నుండి మందకోడిగా సాగిన పోలింగ్ ఓటింగ్ సమయం ముగిసేసరికి 80.92% (81శాంతం) పోలింగ్ జరిగింది. పురుషులు 12,579ఉండగా మహిళాలు,12,791 ఉంటే, అదర్స్ ఒక్కరు ఉన్నారు. అయితే పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుదీర్ బాబు సందర్శించారు. పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పడిన పూర్తి చేయగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు 16,17,18, వార్డుల ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించారు. ఓటింగ్ లో పాల్గొన్న 18 వార్డులకు గాను ఓటర్లు 81శాంతం ఓటింగ్లో పాల్గొన్నారు. అంకెల తారుమారు చేసి



విలక్షణమైన ఓటింగ్ పర్సంటేజ్ని ఇచ్చారు. అయితే నామినేషన్లకు ముందు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆస్తులు అమ్ముకుంటున్నారన్న పుకార్లు వినిపించాయి. మొత్తం ఓట్లలోంచి పోలైన ఓట్లు తీసేయగా 4,840 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోలేరు. ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్ల సంఖ్య ఎకరం విస్తీర్ణంకు గజాల్లో మ్యాచ్ కావడం గమనార్హం.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**వికారాబాద్, ఫిబ్రవరి 11(నినాదం):** జిల్లా పరిధిలోని పెద్దేముల్ మండలం చైతన్య నగర్ కు చెందిన మాదాసు కిష్టయ్య కూతురు ఇటీవల అకాల మరణం చెందిన నేపథ్యంలో బుధవారం అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ముబారక్ పూర్ కుచెందిన యువ నాయకుడు జామ దశరథ్, నాయకుడు కరుణాకర్ లు భాదిత కుటుంబానికి నెల రోజులు సరిపడా వంట సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద భాదిత కుటుంబానికి మానవతా దృక్పతంతో సహాయం అందించామని అన్నారు. దాతలు తోచిన సహాయాన్ని అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వం కూడా తగిన సహాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు మల్లేష్, రమేష్, మాజీ సర్పంచ్ ప్రకాశం, నాయకుడు అంజి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్ర ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ సర్కిల్ ల్లో శ్రీ హరి హర క్షేత్రం దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్త, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అనంతరం స్వామి వారులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలు సుఖ:సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ హరి హర స్వామిని వేడుకున్నట్లు కొలను హనుమంత రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైసిగారి శ్రీనివాస్,బగిలి మాణిక్ రెడ్డీ, పెద్ద ముత్యం రెడ్డీ, చిన్న ముత్యం రెడ్డీ, సిద్దనోల సంజీవరెడ్డి, కావాలి గణేష్, బైరీ ప్రశాంత్ గౌడ్,పరుశురాం గౌడ్,కృష్ణ ముర్తి, రంగా రావు, బోట్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# శివ శివాని విద్యా సంస్థల్లో మెగా వైద్యశిబిరం






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి, సోమాజిగూడ ప్రాంతాలలో నిర్వహించబడుతున్న శివ శివాని విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపక బృందం, సిబ్బంది కోసం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరం ను శివ శివాని విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఎస్ పి సంపతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఈ సి జి, బీపీ, షుగర్, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ శివాని విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలేష్ సంపతి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు అధ్యాపక బృందం సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ శివాని విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలేష్ సంపతి, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సారిఖా రాజ్, మమతా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతికి విశేషపూజలు



**అల్వాల్, ఫిబ్రవరి 11 (నినాదం) :** అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజీ గూడ డైరీ ఫార్మ్ రోడ్డులో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధమరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటుగా సుప్రభాత సేవ ప్రత్యేక హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో తెల్లవార జామున స్వామివారికి సుప్రభాత సేన తో పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్థల సేకరణకు తమవంతుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని భక్తుల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సైన్స్‌పై మక్కువ

### కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పీపీ నగర్ లో ఉన్న ఏఎంఎస్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు "ఈడు ఫెస్ట్ - ఫెస్టివల్ ఆఫ్ నాలెడ్జ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సయెద్ ఇమ్రాన్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల నమూనాలను పరిశీలించి వాటి పని విధానాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర, వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేయడం, అందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తే మిగతా విద్యార్థులకు సైన్స్ పై మరింత మక్కువ పెరుగుతుందని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఇటువంటి జ్ఞానవర్థక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించి అభినందించారు. ఈ కార్యక్రమం లో రషీద్,సిద్దనోల సంజీవరెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డీ, వారుగాని వాసు, అజయ్, శ్రీనివాస్ రావు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# కార్మిక, పెన్షనర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

### నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి


### ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 11 (నినాదం):** కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం చట్టంగా మార్చిందని, ఇది కార్మికుల మౌలిక హక్కులకు ప్రమాదకరమని కార్మిక, ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. బుధవారం నేరేడ్ మెట్ లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో సి.ఐ.టీ.యు, ఏ.ఐ.టి.యు.సి, టి.ఎన్.టి.యు.సి, హెచ్.ఎం.ఎస్, బి.ఎస్.పీ, టాప్రా (తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) తదితర కార్మిక, ఉద్యోగ, పెన్షనర్ సంఘాల ఐక్య వేదిక నాయకులు సమావేశమై నేడు జరిగే సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టాప్రా మల్కాజిగిరి ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఐక్య వేదిక కన్వీనర్ జి.ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ఉద్యోగ, పెన్షనర్ల వ్యతిరేక చట్టాలను చేస్తూ, ఆయా రంగాల పౌరులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదన్నారు. కార్మికులకు సంబంధించి 29 రకాల చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని, దీనివల్ల కార్మికుల తమ మౌలిక హక్కులైన పని గంటలలో, పని ప్రదేశాలలో లభించే సౌకర్యాలలో, రక్షణలో, సంక్షేమం లో ఇబ్బందులకు గురౌతారని, వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారవుతుందని విమర్శించారు. ఇప్పటికే అనేక లక్షలమంది ఈ.పీ.ఎస్. పెన్షనర్లు నెలకు కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ తో దుర్భరంగా జీవితం గడుపుతున్నారని, వారు కరువు భత్యం తో కూడిన కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పెదవి విప్పడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాబోయే 8 వ వేతన సవరణ కోసం ప్రభుత్వం వెలువరించిన



మార్గదర్శక సూత్రాలలో ఉద్యోగ వ్యతిరేక సూచనలు ఉన్నాయని, గత సంవత్సరం మార్చి నెలలో "వ్యాలిడేషన్ ఆఫ్ పెన్షన్" యాక్ట్ చేసిందని దీనితో రాబోయే వేతన సవరణలో పెన్షనర్ల మధ్య చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ దూకుడు అడ్డుకోవడానికి నేడు 12 వ తేదీ దేశవ్యాప్తంగా అనేక కార్మిక, కర్షక, ఉద్యోగ, పెన్షన్ సంఘాల నాయకత్వాలు సార్వత్రికసమ్మెకు పిలుపునిచ్చాయని, అందరూ ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయాలని ఐక్య వేదిక సమావేశంలో తీర్మానించారు. నేడు ఉదయం 10 గం.లకు ఆనంద్ బాగ్ చౌరాస్తా నుంచి ప్రారంభమై మల్కాజిగిరి చౌరాస్తా వరకు ర్యాలీ, అనంతరం సమావేశం ఉంటుందని వారు తెలియజేశారు. అన్నీ వర్గాల ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు గుంటి లక్ష్మణ్, సీపీఐ నాయకులు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్, టీడీపీ నాయకులు ఒగ్గు చంద్రశేఖర్, బిఎస్పి నాయకులు గౌతమ్, గౌడ్ సంఘం నాయకులు ప్రభాకర్ గౌడ్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు శ్రీనివాస్, యాదగిరి (బీ.సీ. డబ్లూ నాయకులు యాదగిరి, మచ్చ శాఖ నాయకులు జగదీష్, జి.హెచ్.ఎం.సి నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా సూరారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. అనంతరం వారి స్వగృహం నందు నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు హాజరై కోలా శ్రీకాంత్ ముదిరాజ్ తో కేక్ ని కట్ చేయించి మిఠాయిలు తినిపించారు. రానున్న రోజుల్లో ప్రజాసేవలో మరింత ముందుకు రావాలని రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కోల రవీందర్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, మక్సూద్ అలీ, ఎర్వ సాయికిరణ్ (బంటి), నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌కార్డులపై అవగాహన



**అల్వాల్, ఫిబ్రవరి 11 (నినాదం):** అల్వాల్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి ఆశా వర్కర్లు ప్రతి ఒక్కరికి కావాల్సిన హెల్త్ కార్డులను ఇప్పించే ప్రయత్నంలో పలు కాలనీలలో క్యాంపులు ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి వారికి కావలసిన హెల్త్ కార్డులను అర్హులైన వారికి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వాగ్దేవి, లక్ష్మీ, రాధిక పాల్గొన్నారు.

# నేతల భవిష్యత్ యువత చేతుల్లోనే



### మున్సిపల్ ఎన్నికల్లో భారీగా పెరిగిన యువత ఓటు

**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో భారీగా పెరిగిన యువత ఓట్లు. గతంలో కంటే ఈసారి యువతీ యువకులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి ఓటు చాలా సంతోషంగా ఉంది జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న 28వ వార్డుకు చెందిన తిప్పారపు శ్రీనిధి మాట్లాడుతూ మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. నేతల తలరాతలు మార్చేది యువతే అని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం అని అలాంటి ఓటును నిష్పక్షపాతంగా నిజాయితీగా తనకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని అలాంటి ఓటును నిస్వార్థంగా సేవ చేసే నాయకుడికి వేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో యువతీ యువకులు ఓటును తమ బాధ్యతగా తీసుకొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# మృత్యువు ఒడిలో తల్లి.. ఓటును వినియోగించుకున్న తనయుడు



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం) :** నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసిన తల్లి మృత్యువాత పడగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఓ తనయుడు తల్లి మృతదేహం ఉండగానే ఓటు హక్కు వినియోగించుకున్న సంఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో గల 18 వ వార్డులో ఉంటున్న రాజ్ బీ అనారోగ్యంతో మృతిచెందగా తనయుడు ఎండి ఇస్మాయిల్ తల్లి చనిపోయిన బాధను దిగమించుకొని బుధవారం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఈ సంఘటన పలువురిని కంటతడి పెట్టించిన రాజ్యాంగం కల్పించిన స్ఫూర్తితో యువకుడు ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేయడంతో పాటు తన తల్లికి నివాళులు అర్పించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** ఓటు చాలా విలువైనదని, సమాజాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక 52 డివిజన్ లోని ఓటింగ్ కేంద్రంలో వారి ఓటు హక్కును వినియోగించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకో టవడమే కాకుండా సమాజాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. మొట్టమొదటిసారిగా ఓటు వేసేవారు ఆలోచించి సరైన నాయకునికి ఓటు వేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని వారు పిలుపునిచ్చారు.ప్రతి ఓటు చాలా విలువైనదని ప్రధానంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ప్రత్యేకమైన స్థానమున్నదని అని గుర్తు చేశారు. ఓటు ద్వారానే ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

### 75 శాతం పోలింగ్ నమోదు
### గెలుపు ధీమాలో అధికార ప్రతిపక్ష పార్టీలు .. 13న ఫలితాల వెల్లడి




**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11 నినాదం :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు మినహా 5 మున్సిపాలిటీలో పట్టణ పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగిత్యాల రాయికల్ ధర్మపురి మెట్పల్లి కోరుట్ల మున్సిపాలిటీలలో సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు జిల్లాలో 75% పోలింగ్ నమోదు కావడం విశేషం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్ను ప్రసన్నం చేసుకోవడం కోసం గత రాత్రి నుంచి నగదు డబ్బు మద్యం పంపిణీ చేసి సానుభూతి పొందే ప్రయత్నం చేశారు మరి కొంతమంది లాప్టాప్ వెండి విగ్రహాలు ఇంటింటికి తిరిగి ఓటర్కు అప్పగించి ఓటు వేయాలని అభ్యర్థించారు ధర్మపురి మున్సిపాలిటీలో 75.16 పోలింగ్ శాతం నమోదు కాగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ నుంచి ఎన్నికల సరళని పర్యవేక్షించారు. 75.16 శాతం పోలింగ్ నమోదు కావ డం గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో 69.6 శాతం పోలిం గ్ నమోదు కావడం ఇండిపెండెంట్ లకు కలిసి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు రాయికల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్తున్నారు ఇక్కడ 74.96 శాతం పోలింగ్ నమోదయింది కోరుట్ల మున్సిపాలిటీలో69.47 టిఆర్ఎస్ పార్టీ చైర్మన్ సాధి స్తుందని ఎమ్మెల్యే సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు మెట్పల్లి మున్సిపాలిటీలో 69.21 శాతం పోలింగ్ నమోదు కాగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అంటున్నారు అధికారులు జిల్లా పోలింగ్ నిర్వహణలో పకడ్బందీ చర్యలు తీసుకోవ డమే కాకుండా ఎన్నికల సరళని ఎప్పటికప్పుడు కలెక్టర్ సత్యప్రసాద్ స్థానిక సంస్థల కలెక్టర్ రాజాగౌడ్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లతా జిల్లాను చుట్టారు అలాగే బందోబస్తు వికలాం గులకు వృద్ధులకు బాసటగా నిలిచిన పోలీస్ శాఖను పర్యవేక్షిస్తూ జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ అశోక్ కుమార్ పకడ్బందీ చర్యలు తీసుకున్న. జగిత్యాల మున్సిపాలిటీలో గత రాత్రి కొన్ని శత్రువు మొదలు సంఘటనలు సెల్ ఫోన్ లాక్కోవడం నగదు పంచుతున్నాడని ప్రత్యక్ష అభ్యర్థిని నిలువరింప చేయడం లాంటి సంఘటనలు మినహాయిస్తే పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు 13న ఎన్నికల ఫలితాలు వెడవడంతో ఫలితాలపై రాజకీయ పార్టీలు నాయకులు గెలుపు తమదంటే తమదైన అంటూ అంచనాలు వేసుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 'గ్లోబల్' సందడి

### అమ్మ గెలుపు కోసం లండన్ నుంచి వచ్చి ఓటేసిన కూతురు



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసు కుంది. కరీంనగర్ జిల్లా, జమ్మి కుంట మున్సి పాలిటీ పరిధిలోని, 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన కొక్కుల శ్రీలత కేదారీశ్వర్ గెలుపు కోసం ఆమె ఏకైక కుమార్తె లండన్ నుంచి తరలివచ్చారు. సుంకేనపల్లి మాధురి (కొక్కుల మాధురి) లండన్‌లో స్థిరపడిన ప్పటికీ, తన తల్లికి మద్దతుగా నిలిచేందుకు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏకంగా ఖండాంతరాలు దాటి స్వగ్రామానికి చేరుకున్నారు. కేవలం తాను రావడమే కాకుండా, తన ఎనిమిది నెలల పసికందు నిత్యశ్రీ ని సైతం వెంటబెట్టుకుని రావడం అక్కడి ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. తన తల్లిపై ఉన్న ప్రేమాభిమానాలతో పాటు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పేలా మాధురి తీసుకున్న ఈ నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. మాతృమూర్తికి అండగా నిలుస్తూ ఆమె చేసిన ప్రచారం వార్డులో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రమే కారణం

### కుటుంబ సమేతంగా మంకమ్మతోట ధన్గర్ వాడి హైస్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నా సూడా చైర్మన్
### బండి సంజయ్ రైతులకు యూరియా అందించాల్సిన బాధ్యత లేదా
### గంగుల కమలాకర్, బండి సంజయ్ పై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని, యూరియా ఇవ్వకుండా మోసం చేస్తోందని బండి సంజయ్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన యూరియా వాటాను సకాలంలో అందించకుండా బిజెపి సర్కార్ మోసం చేసిందని మండిపడ్డారు.. కేంద్రం వాటా నిలిపేసి బదనాం మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు రైతులు ఓట్లు వేయలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. యూరియా పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాష్ట్రానికి వచ్చే వాటా విషయంలో బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సుడా చైర్మన్ కోరారు..రైతాంగం దగ్గర రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలనే బదనాం చేసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. ఇదే సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, ఓటుకు పదివేల రూపాయలు ఇచ్చి కొంటున్నారని గంగుల కమలాకర్ చేసిన ఆరోపణ పైన కూడా సుడా చైర్మన్ స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని, విచ్చలవిడిగా టిఆర్ఎస్ హయాంలోనే డబ్బుల పంపిణీ జరిగిందని సుడా చైర్మన్ ఆరోపించారు. ఓటర్లను గంగుల కమలాకర్ అవమానిస్తున్నారని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు మధ్య పాలనను ప్రజలు తెలుసుకున్నారని సుడా చైర్మన్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల లో భాగంగా కరీంనగర్ పట్టణ కేంద్రంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా మంకమ్మతోట ధన్గర్ వాడి హైస్కూల్ లో ఓటు హక్కును వినియోగించు కున్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుంది

### క్రిస్టియన్ కాలనీ పోలింగ్ బూత్‌లో వెలిచాల రాజేందర్రావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు
### మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం
### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం):** కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టిస్తుందని భారీ స్థాయిలో విజయదుందుభి మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారని అత్యధిక సీట్లను గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు.మేయర్ పీఠాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్టుగా అందిస్తామని తెలిపారు. బుధవారం కరీంనగర్లోని క్రిస్టియన్ కాలనీ లోనీ పోలింగ్ బూత్ లో వెలిచాల రాజేంద్రరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం రాజేంద్రరావు మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీచిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఎదురుగాలి తప్పదని, ప్రజలంతా కాంగ్రెస్ కు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ గెలుపునకు బాటలు వేశాయని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్లో పోలింగ్ సరళిని రాజేందర్ రావు పర్యవేక్షించారు. ఆయా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, స్థానిక నాయకులు పలువురు ప్రతినిధుల నుంచి పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రరావు సూచించారు.

### కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్న ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ 52వ డివిజన్ లోని ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు, చేసిన పోలింగ్ బూత్ లో తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాల్లో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



# కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం


### పోలింగ్ స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు
### వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ
### కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల సరళని పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ నుండి ఎన్నికల తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయం, జ్యోతినగర్ లోని ఎస్సార్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వారికి మొక్కలు అందజేశారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివేదికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ లొకేషన్ లో ఉన్న పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళి పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్ ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ద్వారా అక్కడి పరిస్థితిని సమీక్షించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఈనెల 13న జరిగే కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో నమోదు చేయాలని అన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# జమ్మికుంటలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

### వికలాంగురాలికి చేయూతనిచ్చిన ఎన్నికల అధికారి
### పెరిగిన పోలింగ్ శాతం 79.81





**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో జరుగుతున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. 30 వార్డులకు గాని 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 700 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ చేపట్టగా 27498 ఓట్లు పోలయ్యాయి. దాదాపు 79.8 1 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి ఆయాజ్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఉదయం వేళ మందకొడిగా సాగిన పోలింగ్ కాస్త మధ్యాహ్న సమయానికి ఊపందుకోవడంతో ఓటర్లు భారీగా బారులు తీరారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో యువతీ యువకులు వివిధ ప్రాంతాల నుండి ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి ఒకటి ప్రక్రియలో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ సిబ్బంది తోపాటు అధికారులు సహాయ సహకారాలు అందజేసి పోలింగ్ కేంద్రాలకు తీసుకొని వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద హుజూరాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో సిఐ రామకృష్ణగౌడ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రేగు పండ్ల కోసం వెళ్లి అనంత లోకాలకు

### వ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం) :** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈర్నాల రాజు(11) అనే బాలుడు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. మృతుని తల్లి శారద తెలిపిన వివరాల ప్రకారం తల్లిదండ్రులు ఇద్దరు పనికి వెళ్లగా ఇంటి వద్దనే ఉన్న రాజు కొలిపాక శ్రీనివాస్ కు చెందిన పొలం వద్ద ఉన్న రేగు చెట్టు వద్ద రేగు పండ్లు తెంపుతుండగా ప్రమాదవశాత్తు బావిలో జారి పడటంతో మృతి చెందినట్లు పేర్కొంది. తల్లి ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి పేర్కొన్నారు. రాజు మృతితో మలా ట్లరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# భక్తులకు ఇబ్బందుల్లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కాళేశ్వర క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 14 నుండి 16, వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులకు విధులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేవాలయ పరిసరాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయం, అన్నదాన సత్రం, ప్రసాదం కౌంటర్లు, పార్కింగ్ స్థలాలు, గోదావరి ఘాట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిబ్రవరి 15న సరస్వతి ఘాట్ వద్ద జరిగే తెప్పోత్సవం సందర్భంగా సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. 15న ఉదయం 4 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 2 గంటల వరకు ప్రధాన ఆలయంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని దేవాలయ ఈఓను ఆదేశించారు. మహదేవ్‌పూర్, కాటారం, భూపాలపల్లి మార్గంలో ఇసుక వాహనాల రాకపోకలపై నిషేధం విధించాలని తెలిపారు. పరిశుభ్రత, తాగునీరు, పారిశుధ్యంపై సమగ్ర చర్యలు చేపట్టాలని సబంధిత అధికారులను ఆదేశించారు. బస్ స్టాండ్ నుండి గోదావరి ఘాట్ల వరకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, అదనపు పారిశుధ్య సిబ్బంది నియామకం చేపట్టాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు, హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్ మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. ఘాట్ల వద్ద తాత్కాలిక డ్రెస్సింగ్ రూములు, సరస్వతి ఘాట్ శుభ్రపరచడం, వైద్య, అగ్నిమాపక, విద్యుత్ సదుపాయాలు 104, 108 అంబులెన్స్ సేవలు, వైద్య శిబిరాలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో అగ్నిమాపక వాహనం స్టాండ్‌బైలో. నిరంతర విద్యుత్ సరఫరా, తెప్పోత్సవం సందర్భంగా తాత్కాలిక విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, గోదావరి ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, గజ ఈతగాళ్లు, రెస్క్యూ టీములు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వృద్ధులు, చిన్నారుల కోసం తాత్కాలిక నీటి షవర్లు. రవాణా, వసతి అన్నదానం ఏర్పాట్లు చేయాలని అన్నారు. కాళేశ్వరానికి అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని, హరిత విశ్రాంతి భవనంలో వీఐపీలకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల కోసం అన్నదానం, ప్రత్యేక ప్రసాదం కౌంటర్లు, అర్చన టిక్కెట్లు ఏర్పాటు చేయాలని దేవాలయ ఈఓ ను ఆదేశించారు. 15న రాత్రి జగరణ సందర్భంగా హరికథ, బుర్రకథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 14 నుండి 16 వరకు కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో వైన్ షాపులు, బార్లు, మూసివేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

## కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం):** ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వనపర్తి పురపాలిక పరిధిలోని మర్రికుంట పోలింగ్ కేంద్రం 9వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, బాధ్యతా యుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అర్హులైన వారందరూ నిర్దేశించిన



గుర్తింపు కార్డులు తీసుకొని పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్



సూచించారు. ఎన్నికల అధికారులు, ఓటర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఫేక్ ఫోన్‌కాల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కమలాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** సైబర్ క్రైమ్ నేరగాళ్లు చేస్తున్న పేక్ పోన్ కాల్స్ చేస్తే స్పందించ కుండా అప్రమత్తంగా ఉండి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని స్థానిక సి ఐ పి నవీన్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. 923198734620, 923456364619 పోలీసు అధికారి ప్రొఫైల్ ఫోటో కలిగిన ఈ పోన్ నంబర్స్ సహా ఇదే సిరీస్ కలిగిన నంబర్ ల నుండి ఫోన్ చేసి మీ కూతురు, మీ అబ్బాయిని అరెస్ట్ చేశామని బెదిరింపులకు గురి చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కమలాపూర్ గ్రామ సర్పంచ్ తో సహా మన మండలంలో పలువురికి కాల్స్ వచ్చాయన్నారు. ఇవన్నీ సైబర్ క్రైమ్ నేరగాళ్లు చేస్తున్న ఫేక్ కాల్స్ మాత్రమేఅని గుర్తించాలన్నారు. ప్రజలు ఎవరు వాటికి స్పందించాల్సిన అవసరం లేదని తెలిపారు. మనదేశంలో ఏ చట్టాలలో కూడా డిజిటల్ అరెస్ట్ అనేది లేనేలేదన్నారు. కావున ఇలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తె వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సిఐ నవీన్ తెలిపారు.

## చిన్న వయసులోనే యువకులు మృతి చెందడం చాలా బాధాకరం

### బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 11(నినాదం):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పాత దుబ్బతండ గ్రామానికి చెందిన బానోత్ వెంకటేష్,ధారావత్ మహేందర్ ఇటీవలే మహబూబాబాద్ కేంద్రం నర్సంపేట బైపాస్ లో జరిగిన ఆక్సిడెంట్ ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని కన్నీరు మున్నీరవుతున్న వారి తల్లి తండ్రులను పరామర్శించి ధైర్యం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ వారి వెంట మహబూబాబాద్ జిల్లా దిశ వైస్ చైర్మన్ గూగులోత్ లాలు నాయక్,పాత దుబ్బతండ సర్పంచ్ శ్రీను, కస్న తండా సర్పంచ్ శంకర్ నాయక్,కొత్త దుబ్బతండ సర్పంచ్ రామ,కస్న తండా ఉప సర్పంచ్ ఫకీర నాయక్,నాయకులు కస్న,శ్రీను,రామారావు,సంజీవ్ తదితరులు ఉన్నారు.

# భక్తులకు ఆటంకం రాకుండా చూసుకోవాలి

## ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 11(నినాదం):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 15న జరగబోయే మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న కురవి వీరభద్రుని జాతర ఏర్పాట్లను ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా,వైద్య సేవలు,ట్రాఫిక్ నియంత్రణ,భద్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని భావించి,అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. కురవి జాతర సంప్రదాయ వైభవాన్ని కాపాడుతూ,



శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ ఈఓ సత్యనారాయణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు





## జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం):** వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల్లో మొత్తం కలిపి 88,738 ఓట్లు పోల్ కాగా, 75.56% వోటింగ్ పర్సంటేజీ నమోదయిందని కలెక్టర్ తెలిపారు. కాగా మున్సిపాలిటీ వారీగా చూసుకుంటే వనపర్తిలో 45,904 ఓట్లు పోల్ కాగా 71.51%, కొత్తకోటలో 14,319, ఓట్లు పోల్ కాగా 78.71%, పెబ్బేరు లో 11,912 ఓట్లు పోల్ కాగా 83.11%, ఆత్మకూరు లో 8958 ఓట్లు పోల్ కాగా 7736% , అమరచింత 7645 ఓట్లు పోల్ కాగా 83.58% నమోదైనట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి సాయంత్రం 5.00 గంట వరకు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, సాధారణ ఎన్నికల పరిశీలకులు లక్ష్మి బాయి, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు. అంతకుముందు కలెక్టర్ పోలింగ్ ప్రారంభమైన వెంటనే వనపర్తి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు మర్రికుంట పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రానికి చేరుకొని వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కలెక్టర్ వనపర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 23, 15 వ వార్డు హరిజనవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 19, 21వ వార్డులోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి సరళిని పరిశీలించారు. మర్రికుంట మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ నేపథ్యంలో పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. పోలైన ఓట్లను పకడ్బందీ పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు



## భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శివుడు సురేష్ మహారాజ్



**నూతనకల్, ఫిబ్రవరి 11(నినాదం):** భక్తుల కొంగుబంగారంగా విరసిల్లుతూ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా మారి వేలాది మంది భక్తులకు బాటగా మారింది ఆ క్షేత్రం..వివరాల్లోకి వెళితే మద్దిరాల మండల పరిధిలోని గుట్ట కింది తండ లో 8 ఏండ్ల క్రితం శివుడు సురేష్ మహారాజ్ స్వయంభువుగా వెలిసి కొద్ది రోజుల్లోనే భక్తుల కోరికలు తీరుస్తూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్నది..ప్రతి ఏడాది శివనామంతో ఆ గ్రామం మూడు రోజులపాటు సుందరంగా అంగరంగ వైభవంగా మహాశివరాత్రి కళ్యాణం జరగడం విశేషంగా మారుతోంది.సర్పంచ్ రమేష్, దేవాలయ చైర్మన్ శైలజ మాట్లాడుతూ..ప్రతి సోమవారం దైవదర్శనం జరుగుతూ కుల మతం భేదం లేకుండా అన్ని కులాల వారు రావడం విశేషం. భక్తి పరంతో భక్త మహాశయులకు కొలుపు ప్రత్యేకత అని,అతి తక్కువ కాలంలో విశిష్టత ప్రత్యేకత కొబ్బరి, నెయ్యి, బెల్లం అన్నం, భోగ్ బండార్ ఇవి శివుడు సురేష్ మహారాజ్ దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు.పిల్లలు లేనివారు సంతానం కలగాలని ఆరు జిల్లాల నుండి దైవదర్శనానికి భక్తుల తాకిడి ఉంటుందని చెప్పారు.శివరాత్రి రోజు ప్రత్యేకించి సంస్కృతిక కార్యక్రమాలు ఆలపించేందుకు ప్రముఖ గాయకురాలు మధుప్రియ,సింగర్ ఎస్బి నాయక్ వస్తున్నారని భక్తులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆశా వర్కర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

### ఆన్లైన్, ఎ.ఎన్.సీ.టార్గెట్ పేరుతో అధికారుల వేధింపులు ఆపాలి

### రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**అల్వాల్, ఫిబ్రవరి 11(నినాదం):** ఆశ వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు కె.కోమలత పేర్కొన్నారు. అల్వాల్ హెచ్.సి. దగ్గర నల్ల బ్యాచ్ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె .కోమలత మాట్లాడుతూ జనవరి వేతనం కొంతమందికి ఇచ్చారని ఇంకనుచాలా మంది ఆశ వర్కర్లకుఇవ్వలేదని వెంటనే వారికి వేతనాలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ చర్యలను సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కె .ఉన్ని కృష్ణ ఖండించారని ఆశా వర్కర్లపై బెదిరింపులు ఆపకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఆశా వర్కర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**కమలాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం):** మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన గుడెల్లి అంజు ఈ మధ్య కాలంలో ఉప్పల్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అకాల మరణం చెందిన గూడెల్లి అంజు తో కలిసి చదువు కున్న పదవ తరగతి, డిగ్రీ మిత్రులు, పలువురు గ్రామస్తులు మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని అంజు కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. దింతో వారందరు కలసి రెండు లక్షల పదిహేడు వేల రూపాయలు సమకూర్చారు. ఈ సమకూర్చిన రూపాయలు మృతుడు అంజు ఇద్దరు పిల్లల పేరు మీద స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో రూ 2,17,000 వేలు డిపాజిట్ చేసి ఆ పత్రాలను బుధవారం కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాయడం దురదృష్టకరం

## ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా నిష్పక్షపాతంగా జరగాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి11(నినాదం) :** ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలని, ప్రభుత్వ యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ము కాయడం దురదృష్టకరమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని 23వ వార్డు బూతు నం1లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ



చేస్తూ ఎన్నికల ఫలితాలను తారుమారు చేసిన సంఘటనలు మన కళ్ళముందు జరిగాయని, ఉదాహరణకు సోలీపూర్, సవాయి గూడెంలో జరిగిందని చెప్పారు. ప్రజల అభీష్టం అనేది ప్రలోభాలకు అతీతంగా నిర్భయంగా, నిష్పాక్షికంగా వెల్లడి కావాలన్నది ఎన్నికల నియమావళి యొక్క ఉద్దేశ్యమని, ఆది నెరవేరాలన్నది మా డిమాండ్ అని నిరంజన్ రెడ్డి అన్నారు.

# ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట ఫిబ్రవరి 11 (నినాదం):** మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడం తో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్లను బుధవారం వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాలలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్‌లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు "ఓటు" రిస్ట్ బ్యాండ్ అందించడం విశేషంగా నిలిచింది. నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో



నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి. ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా" అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పశువైద్య శిబిరాలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 11,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాథమిక పశు వైద్యశాల, ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలోని బెగులూర్. పెద్దంపేట గ్రామాలలో ఉచిత గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చికిత్స శిబిరాలు నిర్వహించారు. ఈపశు వైద్య శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచులు ఆకుల రాజయ్య. బీసుల లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బెగ్లూరు గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య మాట్లాడుతూ, పాడి పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య మాట్లాడుతూ, పశుసంవర్ధక రంగం గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి ముఖ్య ఆధారమని పేర్కొన్నారు. గర్భకోశ వ్యాధులపై అవగాహన పెంపొందించడం ద్వారా పశువుల సంతానోత్పత్తి శాతం మెరుగుపడుతుందని,పశు వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహించాలని కోరారు. రైతులు గోపాలమిత్రుల సేవలను



వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డా. రాజబాబు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న పశుసంవర్ధక సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులు ఈదకు వచ్చిన వెంటనే కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా గర్భధారణ శాతం మెరుగుపడుతుందని తెలిపారు. లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించడం వలన మేలు జాతి ఆడ దూడలు పుట్టే అవకాశాలు అధికమవుతాయని వివరించారు, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు కలుగుతాయని వివరించారు. అలాగే పశుగ్రాసాల సాగును ప్రోత్సహించాలని, దూడలకు సమయానికి నట్టల నివారణ మందులు ఇవ్వాలని సూచించారు. గర్భకోశ వ్యాధులపై నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పాడి పశువుల ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఈ శిబిరాలలో బెగ్లూరు గ్రామంలో 45 పాడి పశువులకు, పెద్దంపేట గ్రామంలో 39 పాడి పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించబడినవి. అవసరమైన పశువులకు ఉచితంగా మందులు అందించడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయబడినవి. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర పర్యవేక్షకులు ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు రాజబాబు,బాణయ్య , మైత్రీ రమేష్, బెగ్లూరు ఉపసర్పంచ్ చల్లూరి సదానందం, పాడి రైతులు శ్రీపతి, మొండయ్య రమేష్ , పోచమల్లు మరియు పెద్దంపేట గ్రామానికి చెందిన రైతులు సాగర్, పోచమల్లు, బుచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓకు సన్మానం



**మహాదేవపూర్.ఫిబ్రవరి 11,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల విద్యాధికారి మెట్టు పురుషోత్తం రెడ్డి ఇటీవల ఎంఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు మాజీ విద్యాధికారి శంకరయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ జిల్లాలోనే మహాదేవపూర్ మండలం విద్యాభివృద్ధిలో మొదటి స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు మెసెంజర్ చిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 11(నినాదం):** మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అక్షరాభ్యాసం కార్యక్రమానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ.సక్కుభాయి, ఉపసర్పంచ్ జోగు మంజుల, సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రమ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ రాజును సన్మానించిన సర్పంచ్



**మహాదేవపూర్ ఫిబ్రవరి 11 (నినాదం):** జాతీయ బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న పంతకాని రాజును జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. మునుముందు ఫోటోగ్రఫీ రాజు ఇంటర్నేషనల్ స్థాయిలో ఫోటోషూట్ లో రాణించాలని సర్పంచ్ హసీనా భాను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ వార్డు సభ్యులు పడాల రాజమౌళి గడ్డం స్వామి మహమ్మద్ బీన్ అలీ.అశ్రర్ కురేషి. చీర్లవంచ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వైద్య వేదిక... బసవతారకం 'విభావరి'ఎంపిక

## క్లినికల్ లీడర్‌గా నియామకం.
## రోగి మార్గంలో అనస్థీషియా థీమ్‌కు వైద్య దిశానిర్దేశం



దీర్ఘకాలిక రక్తనాళ ప్రవేశ విధానాలు, క్యాన్సర్ శస్త్రచికిత్సల అనస్థీషి యాలో ఆమెకు ప్రత్యేక నైపుణ్యం ఉంది.

**హైదరాబాద్,ఫిబ్రవరి 11(నినాదం):** ప్రపంచ వ్యాప్తంగా అనస్థీషియాలజిస్టులకు ప్రాతినిధ్యం వహించే అత్యున్నత సంస్థ అయిన ప్రపంచ అనస్థీషియాలజిస్టుల సంఘాల సమాఖ్య 2026 సంవత్సర కార్యక్రమాల కోసం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి,దాని పరిశోధనా సంస్థకు చెందిన సీనియర్ సలహాదారు అనస్థీషియాలజిస్టు డా. విభావరి నాయక్‌ను క్లినికల్ లీడ్‌గా నియమిం చింది. 2026 ఏడాదికి నిర్దేశించిన "రోగి చికిత్సా ప్రయాణంలో అనస్థీషియా" అనే ప్రధాన భావనకు అనుగుణంగా వైద్య దిశానిర్దేశం చేయడం, చికిత్సా అంశాలపై శాస్త్రీయ విషయాలను రూపకల్పన చేయడం ఆమె బాధ్యతగా ఉంటుంది. వ్యాసాలు, దృశ్య పాఠాలు, ఆన్‌లైన్ సదస్సుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనస్థీషియాల జిస్టులకు ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఆమె కృషి చేయనున్నారు. వివిధ దేశాల అనస్థీషియాల జిస్టుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ అత్యాధునిక వైద్య విధానాలను విస్తరింపజే యడం ఆమె ముఖ్య లక్ష్యం.

**అరుదైన నిపుణత.. అంతర్జాతీయ ప్రత్యేకత**

అనస్థీషియాలో ఎం.డి., డి.ఎన్.బి. పట్టాలు పొందిన డా.విభావరి నాయక్‌కు 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. పూణే విశ్వ విద్యాలయం, వెల్లూరు క్రిస్టియన్ వైద్య కళాశాలలో శిక్షణ పొందారు. గత 10 సంవత్సరాలుగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా సంస్థలో సేవలందిస్తున్నారు. గతంలో అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో సహాయక పరిశోధకురాలిగా పనిచేశారు. పిల్లల అనస్థీషియాలో ప్రత్యేక ఆసక్తి కలిగిన ఆమెకు భారతీయ పిల్లల అనస్థీషియాలజిస్టుల సంఘం నుంచి గౌరవ ఫెలోషిప్ లభించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 35కు పైగా పరిశోధనా వ్యాసాలు ప్రచురించగా, పాఠ్యపుస్తకాలలో 6 అధ్యాయాలు రచించారు. పిల్లల అనస్థీషియా,

### పరిజ్ఞానాన్ని పంచటం బాధ్యతగా భావిస్తాను..

**డా.విభావరినాయక్**



ఈ సందర్భంగా డా. విభావరి నాయక్ మాట్లాడుతూ వేలాది మంది అనస్థీషియాలజిస్టులకు ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ స్థాయి సంస్థలో భాగమవడం గర్వకారణమని తెలిపారు. శస్త్రచికిత్సలు, నొప్పి నివా రణలో కీలక పాత్ర పోషించే అనస్థీషియా పరిజ్ఞానాన్ని అందరికీ చేరవేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నా రు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల్లో అనస్థీషియాలజిస్టుల కొరతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం గమనార్హమని, ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తమ ఆసుపత్రికి చెందిన సీనియర్ వైద్యురాలికి ఈ గౌరవం దక్కడం పట్ల ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ డా. విభావరి నాయక్‌కు అభినందనలు తెలిపారు.

# తెలంగాణకు నిధులు కేటాయించని బీజేపీకి ఓటు అడిగే హక్కులేదు

**రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ లు గెలుస్తుంది..**
**గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పట్టణ ప్రాంతాల్లో చేస్తున్నాం..**
**నిజామాబాద్ ఎంపీ నేరుగా పోలీసులను బెదిరింపులు**
**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ముఖ్య నేతలతో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశీర్వాదంతో 80 శాతం కి పైగా మున్సిపాలిటీ స్థానాలు గెలుస్తుంది.నగరం లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని అన్నారు.తెలంగాణ ఆశ్చర్యకరంగా బీజేపీ బిఆర్ఎస్ ఒకటిగా కలిసి ఎన్నికల వాతావరణాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంగా చేసింది.వాళ్లే గొడవలు, చెసి మాకు ఏమైతేలువాదనే ధోరణి లో ఉన్నారు.బీజేపీ బిఆర్ఎస్ లు మొగున్ని కొట్టి మొరమొర అన్నట్టు సమేత గా ఉంది.ఎక్కడికక్కడ ఘర్షణ వాతావరణం క్రియేట్ చేస్తూ భౌతిక దాడులకు దిగిడం దారుణం అన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోలింగ్ బూత్ లోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారు.ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్ర చేశారు. బీజేపీ కేంద్ర మంత్రుల నుండి కార్యకర్తల వరకు బిఆర్ఎస్ మాజీ మంత్రుల నుండి కార్యకర్తల వరకు కలిసి పని చేశారు.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు.అన్నారు. బీజేపీ అన్ని పేపర్లలో పెద్ద, పెద్ద యాడ్ ఇచ్చారు. 12 సంవత్సరాలుగా కేంద్రంలో మీరే అధికారంలో ఉన్నారు కదా. ఇవన్నీ ఎందుకు చేయలేదు.. మున్సిపాలిటీ లలో బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమని వేశారు.దీనికి రాబోయే రోజులలో సమాధానం చెప్పాలని, బండ్ పేపర్ రాసి ఇచ్చినారు. అభివృద్ధి పనులు తప్పకుండ చేయాలని హితావు పలికారు.భవిష్యత్ లో ఇవన్నీ అమలు చేస్తామని చెప్పాలన్నారు. కేంద్రం ప్రభుత్వం సహకరిస్తే..రాష్ట్రం అమలు చేస్తుంది అన్నారు.12 సంవత్సరాలుగా మీరే అధికారంలో ఉన్నారు..పట్టణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించండి.గతం నుండి మీరు అభివృద్ధి ఎందుకు చేయలేదన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికలు అపహాస్యం చేసే ప్రయత్నం చేశారు.పోలీసుల మీద దాడులు ,ఘర్షణలు ,ఓటర్లను ప్రలోభపెట్టడానికి చేశారు.గతం లో ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉండి నగరం లో అభివృద్ధి కి నేచుకోలేదన్నారు.10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ విచ్చలవిడిగా సంపాదించిన డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ప్రజా పాలన ప్రభుత్వం ను ప్రజలు ఆశీర్వదించారు.. పంచాయతీ ఎన్నికల మాదిరి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్నాం.అన్నారు. ఎన్నికల సమయంలో మత రాజకీయాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు.బీజేపీ అన్ని మున్సిపాలిటీ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత బీజేపీ ది. అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ నిలదీస్తుంది.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రణాళికలు చేస్తాం.. మీరు చెప్పిన విధంగా కేంద్రం నుండి నిధులు విడుదల చేయాలి. గంగుల కమలాకర్ ఐదేళ్లు మంత్రిగా చేశారు..స్మార్ట్ సిటీ చేశారు భూకబ్జాలు చేసినం అని చెప్పిన ఆయన ఎన్ని గెలుస్తారో చెప్పలేకపోతున్నారు. బిఆర్ఎస్ ఎన్ని గెలు స్తుంది చెప్పని పరిస్థితి మాజీ మంత్రి పోలీస్ జీపు లో నుండి గుంజి లాగడం చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారు.పోలీస్ లపై దాడి బాహ్యం కాదన్నారు.తల్లిని చంపి బిడ్డను ఏర్పాటు చేశారని తెలంగాణ ను అవమాన పరిచిన వ్యక్తికి తెలంగాణ లో ఓటు అడిగే హక్కు లేదు. రెండు సంవత్సరాలుగా బడ్జెట్ లో తెలంగాణ కు నిధులు కేటాయించిన బీజేపీ కి తెలంగాణ లో ఓటు అడిగే హక్కు లేదు.అన్నారు. ఈ విలేకరుల సమావేశం లోమానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్ సి సెల్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పదాల రాహుల్, పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**కొడంగల్, ఫిబ్రవరి 11(నినాదం) :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు లో తన ఓటు వేశారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్




**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కరీంనగర్ 50వ డివిజన్ లోని జ్యోతినగర్ ఎస్సార్ హైస్కూల్ లోని 361 పోలింగ్ బూత్ లో ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేయాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలింగ్ శాతం పెంచాలని కోరారు. మునిసిపల్ ఎన్నికల లో నగర అభివృద్ధి కి పాటు పడే విధంగా బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిచాలని, నగరం అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం):** కోదాడ,14 వ వార్డులో 34వ పోలింగ్ బూత్ లో మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు తీసుకున్న చర్యలను వారు అభినందించారు. టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ నాయకులు ఉన్నారు.

NINADAM CINEMA

## వపన్, సురేందర్ రెడ్డి కాంబో

### పక్కా మాస్ ఎంటర్టైనర్ మూవీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్ గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సురేందర్ రెడ్డి అంటే స్టైలిష్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు. కానీ ఈసారి పవన్ కళ్యాణ్ కోసం ఆయన తన పంథాను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. పవన్ చేసిన యాక్షన్ సినిమా కంటే భిన్నంగా గతంలో సురేందర్ రెడ్డి అందించిన 'కిక్', 'రేసుగుర్రం' తరహాలో పక్కా హై-వోల్టేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను పవన్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే మేనరిజమ్స్‌తో కూడిన వినోదాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రచయిత వక్కంతం వంశీ ఈ స్క్రిప్ట్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రభాస్ 'ఫౌజీ' సినిమా హీరోయిన్ ఇమాన్వీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ ఏమిటంటే, ఇందులో పవన్ కళ్యాణ్‌కు తమ్ముడిగా ఒక యువ అగ్ర హీరో నటించే అవకాశం ఉందని, అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ మూవీగా ఇది ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. నిర్మాత రామ్ తాళ్లూరి దాదాపు రూ. 250 కోట్ల భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ బాధ్యతల నడుమ షూటింగ్‌లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ పక్కా ఎలాన్‌తో ఉన్నారు. ఇప్పటికే పవన్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 26, విడుదల కానుండగా, ఆ వెంటనే ఈ భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.

## ఓటిటిలోనూ దురంధర్ దూకుడు




ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔట్గ్గౌ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్స్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది. తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

## నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల




యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

## తొలి జీతంతో స్కూలు ప్రారభం

### నటి మోనాలిసా కీలక నిర్ణయం



మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది.



## ఇక డాక్టర్ శ్రీలీల

### ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి




టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వొకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.

## పవన్ షూటింగ్ చూసేందుకు వెళ్లి లాఠీ దెబ్బలు తిన్నా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కోసం ఒక ఘటనలో తాను కూడా లాఠీ దెబ్బలు తిన్నానని యంగ్ హీరో సంతోష్ శోభన్ తాజాగా వెల్లడించాడు. సంతోష్ శోభన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ' వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా ఎక్కువసార్లు చూడలేదని, అయితే ఒకసారి 'అత్తారింటికి దారేది' సినిమా షూటింగ్ సమయంలో ఆయనను చూసేందుకు వెళ్లిన అనుభవాన్ని పంచుకున్నారు. సంతోష్ శోభన్ మాట్లాడుతూ.. 'ఆ సమయంలో పవన్ కళ్యాణ్ గారి క్రేజ్ చాలా ఎక్కువగా ఉండేది. షూటింగ్ అవుట్‌డోర్‌లో జరగడంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి అదుపు తప్పుతుందని భావించిన పోలీసులు జనాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787